వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
శనివారం 23, సెప్టెంబర్ , 2023 16 పేజీలు

## మహిళల స్వయం సమృద్ధే నా ధ్యేయం



16లో.. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

## సింగరేణి ఎన్నికలకు బ్రేక్



2లో..

**ఆర్ఎల్‌సి సమావేశాల్లో ఎన్నిక నిలుపుదల చేస్తున్నట్లు ప్రకటన**

**సింగరేణిలో అన్ని కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం**

**ఉత్తర్వులు జారీ చేసిన సింగరేణి యాజమాన్యం**

భూపాలపల్లి,ప్రభాతవార్త: సింగరేణి పరిశ్రమలో గుర్తింపు సంఘం ఎన్నికలకు బ్రేక్ పడింది. సింగరేణిలో ఇప్పటి పరిస్థితిలో ఎన్నికలు నిర్వహించలేమని, ఓ వైపు సాధారణ ఎన్నికలతో పాటు సంస్థ స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని ఎన్నికలు జరపటం సాధ్యపడదని రీజినల్ లేబర్ కమీషనర్ ముందు సింగరేణి యాజమాన్యం శుక్రవారం జరిగిన సమావేశంలో తేల్చిచెప్పింది. దీంతో హాజరైన 14 కార్మిక సంఘాల సమావేశంలో ఎన్నికలు ఎప్పుడు జరిపే విషయంలో తర్వాత ఒక నిర్ణయంకు రావల్సి ఉంటుందని, అప్పటి వరకు సింగరేణిలో పని చేస్తున్న కార్మిక సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలని



2 లో..

## ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్**

ప్రభాతవార్త , వరంగల్ క్రైం : త్వరలో జరగబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పోలీస్ అధికారులు సన్నద్ధం కావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణపై కమిషనర్ పోలీస్ అధికారులతో కలిసి సెనెట్ ప్రాంగణంలో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల కమిషన్ ఎన్నికల తేదీలు ప్రకటించిన అనంతరం ఎన్నికల ముందు, ఎన్నికల రోజు, ఎన్నికల తరువాత చేయాల్సిన విధులు, ఎన్నికల నియమ నిబంధనలు, ఎన్నికల సమాచార సేకరణ, మద్యం, డబ్బుల పంపిణీపై దృష్టి పెట్టాలి, ఓటర్లను ప్రలోభాలకు

## ఫలించిన కేటీఆర్ మంత్రాంగం



2 లో..

**ఒక్కటైనా ఎమ్మెల్యే రాజయ్య, కడియం..!!**

**కడియం శ్రీహరికి మద్దతు ప్రకటించిన రాజయ్య**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండగా రాజకీయ సమీకరణలు మారుతూ ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికే అధికార బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల జాబితాను ప్రకటించి  సీఎం కేసీఆర్ తొలివిడత అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. దీంతో కొన్నిచోట్ల సిట్టింగ్‌లకు అవకాశం లేకపోవడంతో వారు తీవ్రస్థాయిలో నిరసనలు వెల్లువెత్తాయి. ఇందులో భాగంగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యకు సీటు ఇవ్వకుండా కడియంశ్రీహరికి సీటు ఖరారు చేయడంతో మనస్థాపం చెందిన రాజయ్య కడియం శ్రీహరిని టార్గెట్ చేశారు.

## గోడ కూలి ముగ్గురు శ్రమ జీవులు బలి



పరకాల,ప్రభాతవార్త : ప్రమాదవశాత్తు ఇంటి గోడ కూలడంతో మాట్లాడుకుంటున్న ఆ శ్రమ జీవులు ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. హన్మకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ దుర్ఘటనలో ఆ ముగ్గురి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. దీంతో శాయంపేట విషాదఛాయలు అలుముకున్నాయి.

2లో..

## జలదిగ్భందంలో కాట్రపల్లి

**ఎటూ చూసినా సముద్రాన్ని తలపిస్తున్న గ్రామం**

**ఇదేనా బంగారు తెలంగాణ అంటున్న గ్రామస్థులు**

**పత్తాలేని సంబందిత అధికారులు**

కేసముద్రం రూరల్, ప్రభాతవార్త మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో కాట్రపల్లి గ్రామం గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జలదిగ్భందంలో కొట్టు మిట్టాడుతుంది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని కాట్రపల్లి గ్రామ శివారున ఎత్తైన గుట్ట ఉండడంతో వర్షాపు నీరు మొత్తం గ్రామ శివారు కాలనీలను ముంచెత్తింది.



# సింగరేణి ఎన్నికలకు బ్రేక్





(మొదటి పేజీ తరువాయి..)

ఆర్ఎల్‌సి ఇచ్చిన సూచనల మేరకు సింగరేణి యాజమాన్యం శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు ఇప్పట్లో జరిగే అవకాశాలు కనపడటం లేదు. ఇప్పటికే సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కోర్టును ఆశ్రయించగా ఫలితం లేకుండా పోయిందని తెలుస్తున్నది. సింగరేణిలో ఎన్నికలకు ఆయా కార్మిక సంఘాలు సిద్ధంగా ఉన్న తరుణంలో సాధారణ ఎన్నికలు సమీస్తుండటంతో వాయిదా పడటం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. అటు సింగరేణి యాజమాన్యం 11వ వేతన ఒప్పందంకు సంబంధించిన 23 మాసాల ఏరియర్స్ ను ఈనెల 21న చెల్లించటంతో పాటు త్వరలో లాభాల వాటా, దీపావళి బోనస్‌ను చెల్లించే అవకాశం ఉండటంతో పాటు వార్షిక నిర్దేశిత ఉత్పత్తి ఉత్పాదకతలకు విఘాతం ఏర్పడుతుందని ఆర్ఎల్‌సి ముందు తమ వాదన వినిపించింది. అదే కాకుండా సింగరేణి వ్యాపించి ఉన్న జిల్లాలకు చెందిన అధికార యంత్రాంగం సాధారణ ఎన్నికల దృష్ట్యా సింగరేణిలో ఎన్నికలను ఈ తరుణంలో నిర్వహించటం సాధ్యపడదని తేల్చిచెప్పింది. దీంతో ఎట్టకేలకు సింగరేణిలో ఎన్నికలు వాయిదా పడ్డాయి.

**సింగరేణిలో ఎన్నికల స్థితిగతులు**

ఉత్తర తెలంగాణలోని ఆరు జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి కాలరీస్ కంపనీ లిమిటెడ్‌లో తొలిసారిగా 1998లో మొదటి సారిగా గుర్తింపు సంఘం ఎన్నికలు జరుగగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) విజయం సాధించింది. రెండవ సారి 2001లో ఎన్నికల్లో సైతం మరో మారు ఏఐటియుసి ఘన విజయం సాధించింది. మూడవ సారి 2003లో ఎన్నికల్లో సింగరేణి వ్యాప్తంగా కాంగ్రెస్ అనుబంధ ఐఎన్‌టియుసి గెలుపొందింది. నాల్గవ సారి 2007 ఎన్నికల్లో మూడవ సారి ఏఐటియుసి విజయ ఢంకా మ్రోగించింది. ఐదో సారి 2012లో మొట్ట మొదటి సారిగా టిఆర్ఎస్ అనుబంధ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టీబీజీకేఎస్ విజయం సాధించింది. ఆరవ సారి సింగరేణిలో 5 అక్టోబర్ 2017లో ఎన్నికలు నిర్వహించగా రెండవ సారి టీబీజీకేఎస్ గెలుపొందింది.

**భూపాలపల్లిలో ప్రాతినిధ్య హోదాలో.....**

భూపాలపల్లి ఏరియా స్థాయి ప్రాతినిధ్య హోదాను 1988లో ఏఐటియుసి, 2001, 2003లో ఐఎన్‌టియుసి, 2007లో ఏఐటియుసి, 2012లో టీబీజీకేఎస్, 2017లో ఏఐటియుసి విజయం సాధించింది.

## ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

(మొదటి పేజీ తరువాయి..)

గురిచేసేందుకు డబ్బులు, మద్యం, బహుమతులను పంపిణీ సమయంలో దొరికితే ఎలాంటి చరయలు తీసుకోవాలి, ఎలాంటి సెక్షన్లను నమోదు చేయాలి, పోలీస్ స్టేషన్ల పరిధిలో చెక్ పోస్టులు ఏర్పాటు, డబ్బు, మద్యం పంపిణీ మార్గాలు, వాటి నివారణకు చేపట్టాల్సిన చర్యలు, అలాగే గంజాయి, గుడుంబా, పటిక నియంత్రణ, రౌడీ షీటర్ల బైండోవర్లపై తీసుకోవాలని చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో డీసీపీలు దాసరి మురళీధర్, అబ్దుల్ బారి, సీతారామ్, అదనపు డీసీపీలు రాగ్యా నాయక్, సంజీవ్, సురేష్‌కుమార్‌లతో పాటు ఏసీపీలు, ఇన్స్‌పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## గోడ కూలి ముగ్గురు శ్రమ జీవులు బలి





(మొదటి పేజీ తరువాయి..)

శాయంపేటలోని పో చమ్మ గుడి కాలనీలో నివాసం ఉంటున్న మోరే సాంబయ్య,లోకపోయిన సారలక్ష్మి,భోగి జయమ్మలు ఆ కాలనీలో ముస్కే సురేష్ ఇంటి పక్కన నిలబడి మాట్లాడుతుండగా ప్రమాదవశాత్తు ఒక్కసారిగా ఇంటి గోడ కూలి మోరె సాంబయ్య,సారలక్ష్మి,అక్కడికక్కడే మృతి చెందగా తీవ్ర గాయాలైన జయమ్మను 108 ద్వారా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది.ఒకే కాలనీలో ఇంటి పక్కన మాట్లాడుకోవడం చూస్తుండగానే ఈ ఘటన జరగడం చాలా బాధాకరమని కాలనీ వాసులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యుల రోదనలతో అందరిని కంటతడి పెట్టించింది.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలనుపోస్టుమార్టం నిమిత్తం పరకాలకు తరలించి కేసు నమోదు చేసుకొని దరా ్యప్తు చేస్తున్నట్లు సీఐ మల్లేష్ యాదవ్ తెలిపారు.మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసిన గండ్ర జ్యోతి....శాయంపేట మండల కేంద్రంలో ప్రమాదవశాత్తు ఇంటి గోడ కూలి మృతి చెందిన మోరే సాంబయ్య,లోకపోయిన సారలక్ష్మి,భోగి జయమ్మల కుటుంబాలకు రూ.5వేలచొప్పున వరంగల్ జడ్పీ చైర్మన్ గండ్ర జ్యోతి ఆర్థిక సహాయం అందజేశారు.పరకాల ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చరీలో పార్థివ దేహాలకు నివాళులర్పించి ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మృతుల కుటుంబాలను అన్ని విధాల ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని తెలిపారు.జడ్పీ వెంట ఎంపీపీ మేతుకు తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల మనోహర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కుసుమ శరత్,సర్పంచ్ కందగట్ల రవి, ఎంపీటీసీ దైనంపల్లి సుమన్, గుర్రం అశోక్ ఉన్నారు.

నోట్: ఈవార్తను మెయిన్‌కోసం వాడుకోగలరు.



## ప్రజా సంఘాలు మెరుగుపడేందుకు ఉత్సవాలు దోహదం

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె.సాబీర్‌పాషా**

కొత్తగూడెంటౌన్, సెప్టెంబర్22 ప్రభాతవార్త

పండుగలు, ఉత్సవాలు ప్రజాసంబంధాలు మెరుగు పడేందుకు దోహద పడతాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా అన్నారు. ఉత్సవకమిటీ ఆహ్వానం మేరకు పట్టణంలోని 28వ వార్డు నెహ్రూ బస్తీ, రైల్వే లైన్ ఏరియాలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదానం ప్రారంభించారు. గణేష్ ఉ త్సవాలు, దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఏర్పాటు వల్ల ఆ ప్రాంత ప్రజల మధ్య సంబంధాలు మెరుగు పడతాయన్నారు. సంస్కృతి సంప్రదాయాలు మరిచిపోకుండా నేటి యువత ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నాయకులు దాసరి శ్రీనివాస్, రాధరపులినేష్, యశ్వంత్, స్టాలిన్, వేణు గోపాలచారి, అంటోని పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలపై ఉండాలి



**- మణుగూరు ఏరియా నర్సకాలనీలో గణేషునికి ప్రభుత్వవిప్ రేగా ప్రత్యేక పూజలు**



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్22 :

ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు శుక్రవారం మణుగూరు ఏరియా నర్సకాలనీలో వినాయక నవరాత్రుల్లో భాగంగా ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో శ్రీవిఘ్నేశ్వరున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శ్రీవిఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ నాయకులు ముత్యం బాబు, అడపా అప్పారావు, కీసర శ్రీనివాసరెడ్డి, వట్టం రాంబాబు, అక్కిరెడ్డి సంజీవరెడ్డి, టీబీజీకేఎస్ నాయకులు, ఉత్సవకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన కేటీఆర్ మంత్రాంగం



(మొదటి పేజీ తరువాయి..)

దీంతో శుక్రవారం ప్రగతి భవన్‌లో మంత్రి కేటీఆర్ కడియం శ్రీహరి, రాజయ్య, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిలతో సమావేశమై రాజయ్యను బుజ్జగించడంతో శాంతించిన రాజయ్య వచ్చే ఎన్నికల్లో కడియం శ్రీహరి గెలుపుకు కృషిచేస్తానని, పార్టీకోసం పనిచేస్తానని హామీ ఇవ్వడంతోపాటుగా కడియం శ్రీహరికి తన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లుగా రాజయ్య ప్రకటించారు. కాగా, రాజయ్యకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇవ్వడంతోపాటు సీఎంకేసీఆర్ అండగా ఉంటారని భరోసా ఇచ్చినట్లు సమాచారం. సమావేశం అనంతరం రాజయ్య తనకు సంపూర్ణ మద్దతు తెలుపడంపట్ల ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ధన్యవాదాలు తెలియచేస్తూ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో గులాబీ జెండాను ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తంచేశారు.

# 19వరోజుకు చేరిన కాంట్రాక్టు అధ్యాపకుల నిరసన దీక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :

యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులర్ చేయాలని కేయూ అధ్యాపకులు సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు సారంగపాణి డిమాండ్‌చేశారు. శుక్రవారం కేయూలోని పరిపాలన భవనం ముందు నిరసన కార్యక్రమానికి ప్రారంభ ఉపన్యాసం ఇస్తూ అనేక సంవత్సరాల నుంచి పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌చేశారు. తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్‌జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445మంది కాంట్రాక్టు అధ్యాపకులందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో శ్రీధర్‌కుమార్ లోధ్ మాట్లాడుతూ గత 140రోజులనుంచి వివిధ రకాలుగా ఆందోళన, పోరాటాలు చేస్తున్నాకానీ ప్రభుత్వం దిగిరాకపోవడం మూలంగా గత్యంతరం లేనిపరిస్థితుల్లో ఈ టెంట్ వేసి నిరసన తెలియచేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి యూనివ ర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి పిలుపునిచ్చారు. యూనివర్శిటీ అధ్యాపకులు అసిస్టెంట్ ప్రొ.అసిన్ ఇక్బాల్ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని చెప్పిందని



ఆ హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్‌చేశారు. ఈరోజు దీక్షలో డాక్టర్ రాజేష్‌రెడ్డి, రాజన్‌బాబు కూర్చోగా కార్యక్రమంలో డాక్టర్ ఆర్డిప్రసాద్, డాక్టర్ దామెరభిక్షపతి, శశిధర్, డాక్టర్ అనిల్‌కుమార్, డా.వీణ, డాక్టర్ టి.నాగయ్య, డాక్టర్ ఉషాకిరణ్‌మై, డాక్టర్ రవికుమార్, డాక్టర్ రమేష్, డా.కవిత, డాక్టర్ రమేష్, డా.ప్రియాకం, డా.సంగీత్‌కుమార్, సుజాత, సునీత, శివప్రసాద్, కుమార్,ప్రియాంక, డాక్టర్ సంగీతకుమార్, రేఖ, చీకటి శ్రీనివాస్, మధుకర్‌రావు డా.చంద్రశేఖర్,సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

హన్మకొండ,ప్రభాతవార్త

పేదల ఆరోగ్యమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్,పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. శుక్రవారం 5వ డివిజన్‌కి చెందిన పెండ్లి రమేష్ ఇంటికి స్వయంగా వెళ్లి రూ.1.50వేల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడారు.నిరుపేదలను ఆర్థికంగా ఆదుకోవాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులు పడుతున్నా వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్,డివిజన్ అధ్యక్షులు పున్నం చందర్, ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రుల్లో మహా అన్నదానం

నర్సంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణం యందు మాదన్నపేట చెరువు కట్టపై నర్సంపేట ఈత సంఘం ఆధ్వర్యంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ ఆవరన యందు ఈత సంఘం గౌరవ అధ్యక్షులు శింగిరికొండ మాధవ శంకర్ రజనీ గుప్తా మహా అన్నదానం కార్యక్రమంలో మహాగణపతి 5వ రోజు పురస్కరించుకుని కుంకుమ పూజ నిర్వహణలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనగా వేదపండితులు తివారి పూజలు నిర్వహించగా మహిళలు పిల్లలు వృద్దులు సంఘ కార్యవర్గం అతిథులుగా శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ కమిటీ బృందం పాల్గొనగా మహా అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఈత సంఘం అధ్యక్షులు కొల్లూరి లక్ష్మీనారాయణ పద్మ, పంబి చంద్ర మౌళి, విగ్రహ దాత చిదురాల శరత్, లడ్డుదాత ఆకుతోట రాజేందర్ తేజశ్రీ, సారయ్య, గండి సంతోష్, హరియ నాయక్, బుచ్చయ్య, చవుడారపు మధు, ఆగయ్య, కరెంట్ సంపత్, చింత రమేష్, బల్గూరి రమేష్, మాదారం



చంద్రశేఖర్ గుప్తా, దొడ్డ రవీందర్ గుప్తా, దుబ్బ రమేష్, చకిలం కృష్ణమూర్తి, దొడ్డ వేణు, మల్యాల రాజు, డాక్టర్ శీతల్, మాదన్నపేట రమలాపురం నర్సంపేట మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నదానం మహాదానం

**-తిమ్మంపేటలో మహా అన్నదానం కార్యక్రమం**

దుగ్గొండి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

దానాల్లో మహాదానం అన్నదానం చాలా గొప్పదని కోరమండల్ అగ్రి సైన్స్ ప్రైవేట్ లిమిటేడ్ జిల్లా సేల్స్ ఆఫీసర్ కునూర్ సతీష్ కుమార్ అన్నారు.మండలంలోని తిమ్మంపేట గ్రామంలో యువ సైనిక్ యూత్ ఆధ్వర్యంలో వినాయకుడిని ప్రతిష్టాపన చేశారు.శుక్రవారం నాడు గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 5వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా భక్తులు ఘనంగా పూజలు చేశారు.కోరమండల్ అగ్రి సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సౌత్ ఇండియన్ మార్కెటింగ్ హెడ్ టిఆర్‌కె



గుప్తా రిజినల్ మేనేజర్ శంకర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రశాంత్, రాంప్రసాద్, రాజేష్, సాయి, భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్‌పితోనే అభివృద్ధి సాధ్యం



కేసముద్రం రూరల్, సెప్టెంబర్22, ప్రభాతవార్త

రాష్ట్రంలో గత ప్రభుత్వాల హయాంలో అభివృద్ధి కుంటుపడందని బిఎస్‌పి ద్వారానే అభివృద్ధి సాధ్యమని బిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ అన్నారు. శుక్రవారం జిల్లా నాయకులు బుచ్చిరాములు ఆధ్వ ర్యంలో మండలంలోని అర్పణపల్లి బ్రిడ్జిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, టిడిపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు అభివృద్ధి చేసిందేమి లేదన్నారు. ఈ ప్రాంతం వారు ఆసుపత్రులకు, పాఠశాలలకు కార్యాలయాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బిఎస్‌పి ప్రభుత్వంలో అర్పణపల్లి బ్రిడ్జిని నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి జిల్లా అధ్యక్షుడు ఇస్సంపెల్లి ఉపేందర్, అసెంబ్లీ ఇంచార్జ్ గుగులోతు శేఖర్, ఈసి మెంబర్ తప్పెట్ల చాణక్య, తోకల నాగరాజు, రవి, కమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# పలువురు వ్యాపారస్తులకు జరిమానా

చెన్నారావుపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలో పలువురు వ్యాపారస్తులకు వర్తకులకు గ్రామపంచాయతీ అధికారులు శుక్రవారం జరిమానాలు విధించారు.జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఎంపీఓ శ్రీధర్ రాజు పంచాయతీ కార్యదర్శి రాజేందర్‌లా ఆధ్వర్యంలో శుక్రవారం ప్రదాన రహదారి ఉప్పరపల్లి రోడ్డు వెంట ఉన్న వర్తక వ్యాపారుల వద్దకు వెళ్లారు.వారికి లైసెన్సులు ఉన్నాయో లేవో తెలుసుకున్నారు.ఉండి తిరిగి రెన్యువల్ చేసుకుని వారికి మరి కొంతమందికి మొత్తం 4480 రూపాయల జరిమానాలు విధించారు.ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు పాటించాలన్నారు.అలాగే ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# పోచమ్మ దేవాలయంలో గణపతి నవరాత్రి పూజలు

నర్సంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



నర్సంపేటలోని 10వ వార్డులో పోచమ్మ ఆలయంలో ఘనంగా గణపతి పూజ నిర్వహించారు.వినాయకుని మండపంలో అత్యంత వైభవంగా పూజ కార్యక్రమాలు శ్రీమాన్ శ్రీ నిశాంత్ శర్మ అయ్యగారిచే ఎంతో భక్తిశ్రద్దల తోటి పిల్లలు పెద్దలు యూత్ అన్ని వర్గాల ప్రజలు కలిసి శుక్రవారం ఘనంగా గణపతి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ పోచమ్మ యూత్ అసోసియేషన్ వారిచే నిర్వహించారు.

# డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం పట్టించుకోని కమిషనర్

నర్సంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలోని 22వ డివిజన్ జగదాంబ రైస్ ప్రక్కన డ్రైనేజీ వ్యవస్థ ఆస్తవ్యస్థంగా మారినా కమిషనర్ పట్టించుకోవడం లేదని నర్సంపేట యూత్ కాంగ్రెస్ నాయకుడు దేశి సాయి పటేల్ అన్నారు.రోడ్డుపై ఎక్కడికక్కడ నీరు నిలడంతో ప్రజలు పాదాచారులు ప్రయాణికులు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా కమిషనర్ స్పందించి వెంటనే మరమ్మత్తు చర్యలు చేపట్టాలని కోరారు.

# పేదల ఇంటి కల నెరవేరుస్తున్న కేసీఆర్

నల్లబెల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

అర్హత కలిగిన నిరుపేదలకు ఇల్లు కట్టుకునే కలను ముఖ్యమంత్రి కేసీఆర్ నెరవేరుస్తున్నాడని నల్లబెల్లి మాజీ సర్పంచ్ కొత్తపల్లి కోటిలింగాచారి పేర్కొన్నారు.మండల కేంద్రంలోని గృహలక్ష్మీ పథకం కింద ఎంపికైన లబ్ధిదారుడు ఎండి అక్బర్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కోటిలింగాచారి మాట్లాడుతూ నిరుపేదలు సొంత ఇంటి కలలను నెరవేర్చుకునేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం 3 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం సంతోషకరమన్నారు.నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చొరవతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు గృహలక్ష్మి పథకం మంజూరి అయ్యిందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మీడియా ఇంచార్జ్ గుమ్మడి వేణు, మైనార్టీ నాయకులు షబ్బీర్‌జ సద్దాం హుస్సేన్, ఎర్రల మొగిలి తదితరులు పాల్గొన్నారు.



# అందరూ.. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి

**-మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని పెట్టాలి -సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి -కాటారం ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్**

**కాటారం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని పెట్టాలని కాటారం ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కాటారం మండలకేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల కళాశాలను కాటారం ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. స్టాక్ రిజిష్టర్ ప్రకారం స్టోర్ రూంతో పాటు వంటగదిని పరిశీలించారు. విద్యార్థుల తరగతి గదులను తనిఖీ చేసి విద్యాబోధన పట్ల విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనం రుచికరంగా ఉంటు ందా లేదా అని విద్యార్థులను అడిగారు. అదేవిధంగా క్యాంపస్ మొత్తాన్ని కలియ తిరిగారు. మిషన్ భగీరథ నీరు వస్తున్నాయ అని తెలుసుకున్నారు. శానిటేషన్ గుర్చి, టాయిలెట్లను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులకు వైద్య పరీక్షల నిమిత్తం డాక్టర్ ఎప్పుడు వచ్చారని ఆరా తీశారు. డైలీ అటెండెన్స్ పరిశీలన చేసి సిబ్బంది ఎంతమంది ఉంటున్నారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినీలు సరిగ్గా ఉంటున్నారా లేదా అని తెలుసుకున్నారు. విద్యార్థులకు



ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. ఈతనిఖీల్లో ఎంపిడిఓ శంకర్ నాయక్‌తో పాటు కళశాల ప్రిన్సిపాల్ లలిత, బోధన, బోధనేతర సిబ్బంది, కాటారం పంచాయతీ కార్యదర్శి ఎండి.షఫీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు సిద్ధాంతాలకు ప్రజల్లో చోటు లేదు

**-మహాముత్తారం(అడవిముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి -పోచంపల్లిలో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్**

**మహాముత్తారం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

మావోయిస్టు సిద్ధాంతాలకు ప్రజల్లో చోటు లేదని వారి ఆకర్షణకు ఎవరూ కూడా గురి కావద్దని మహాముత్తారం(అడవిముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి అన్నారు. మండలంలోని మహాముత్తారం గ్రామ పంచాయతీ పరిధిలోని పోచంపల్లి గ్రామంలో ఎస్ఐ సుధాకర్ దాసరి ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని



నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటిని తనిఖీ చేసి అనుమానస్పద వ్యక్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎస్ఐ సుధాకర్ దాసరి మాట్లాడుతూ..గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం తెలియజేయాలని అన్నారు. మావోయిస్టు సిద్ధాంతాలకు ప్రజల్లో చోటు లేదని వారికి ఎవరూ కూడా సహకరించ కూడదని హెచ్చరించారు. అంతేగాకుండా గ్రామంలో గుడుంబా, సారాయి వంటివి తయారీ చేయకూడదని, అలాంటి వాటికి పాల్పడిన వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు. ఎస్ఐ వెంట స్థానిక పోలీసులు, సిఆర్‌పిఎఫ్ జవానులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థి ఉన్నత విద్యకు ట్రస్టు చేయూత



**మహాముత్తారం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

మహాముత్తారం మండలకేంద్రానికి చెందిన ఓనిరుపేద విద్యార్థి ఉన్నత విద్యకు పుట్ట లింగమ్మ చారిట్రబుల్ ట్రస్ట్ ద్వారా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్ చేయూతనందించారు. నియోజకవర్గంలోని అనేకమంది పేద విద్యార్థుల ఉన్నత విద్యకు ట్రస్టు ద్వారా సాయం అందించగా తాజాగా మహాముత్తారం మండలకేంద్రానికి చెందిన కొండ తేజకు రూ.25వేల ఆర్థికసాయం అందించారు. కొండతేజ నాగర్‌కర్నూల్ ప్రభుత్వ మెడికల్ కళశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించాడు. అయితే ఆర్థిక స్థోమత లేని తేజ ఉన్నత చదువు కోసం సాయం అందించాలని జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్‌ను కోరగా వెంటనే స్పందించిన ఆయన ఆర్థికస్థోమత లేని కారణంగా నిరుపేద బిడ్డకు చదువుకు దూరం కావద్దని ఆలోచన చేసి పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా రూ.25వేల సాయం అందించారు. ఈమేరకు పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు మహాముత్తారం మండల బిఆర్ఎస్ నాయకులు తేజ ఇంటికి వెళ్లి ఆయన తండ్రి దుర్గయ్యకు రూ.25వేలు అందజేశారు. తన బిడ్డ భవిష్యత్ గురించి ఆలోచన చేసి సాయం అందించిన జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కాటారం వార్త

## రౌడీ షీటర్‌లపై పోలీసుల నిఘా ఎల్లప్పుడూ ఉంటుంది

**-చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు -కాటారం ఎస్ఐ ఎం.అభినవ్ -రౌడీ షీటర్‌లకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్ఐ**

**కాటారం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**



రౌడీ షీటర్‌లపై పోలీసుల నిఘా ఎల్లప్పుడూ ఉంటుందని, చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కాటారం ఎస్ఐ ఎం.అభినవ్ హెచ్చరించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో మండలంలోని రౌడీ షీటర్లకు ఎస్ఐ అభినవ్ కాటారం పోలీస్ స్టేషన్‌లో శనివారం కౌన్సిలింగ్ నిర్వహించి మాట్లాడారు. గతంలో వారిపై ఉన్న కేసులు, ప్రసుత్తం వారు చేస్తున్న పనుల వివరాలను తెలుసుకున్నారు. ఎన్నికల్లో ఎలాంటి గొడవల్లో తలదూర్చి ఇబ్బందులు కొని తెచ్చుకోవద్దని హెచ్చరించారు. ఎన్నికల్లో వివాదాల జోలికి పోకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. రౌడీ షీటర్లు ఏవిధమైన అవంతరాలు కలిగించ రాదని, చట్టానికి అనుగుణంగా నడుచుకోవాలని, చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వసతి గృహాలను సందర్శించిన సిఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ హేమంత్ మిశ్రా

**కాటారం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**



రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాటారం పోలీస్ సర్కిల్ పరిధిలో సిఆర్‌పిఎఫ్ సిబ్బంది బసచేసేందుకు గాను కాటారం మండలకేంద్రంలోని వైటీసీ, కాటారం గిరిజన గురుకుల బాలుర పాఠశాలను, కొయ్యూర్ పోలీస్ స్టేషన్‌లను సిఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ హేమంత్ మిశ్రా, భూపాలపల్లి ఆర్ఐ కిరణ్ కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావుతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా సిఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో సిబ్బందికి వసతులు సరియైన సదుపాయాలు సమకూర్చాలని సూచించారు. వారితో పాటు కాటారం, కొయ్యూర్ ఎస్ఐలు ఎం.అభినవ్, వి.నరేష్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## దళితుడిపై దాడి చేసిన వ్యక్తిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**-కేవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ డిమాండ్**

**కాటారం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని ఒడిపిలవంచ గ్రామానికి చెందిన వావిళ్ల రవి, వావిళ్ల లింగయ్య ఎస్సీ మాదిగ కులానికి చెందిన వారిని అదే గ్రామానికి చెందిన నరివెద్ది గోపాల్ బిసీ కులానికి చెందిన వ్యక్తి కులం పేరుతో దూషిస్తూ, దాడి చేసి గాయపరుచినట్లు తెలిపారు. సంఘటనను కుల వివక్ష వ్యతిరేఖ పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కులంపేరుతో దూషించిన గోపాల్‌ను తక్షణమే అరెస్ట్ చేసి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించాలని, లేనిపక్షంలో కేవిపిఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. వారితో పాటు కేవిపిఎస్ మండల అధ్యక్షుడు కాసిపేట కుమర్ ఉన్నారు.



# మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ చేయూత

**మహాముత్తారం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మహాముత్తారం మండలంలోని కొర్లకుంట గ్రామానికి చెందిన మేడిపల్లి లక్ష్మీ దశదిన కర్మలో పిసిసి సభ్యుడు బెల్లంకొండ కిష్టయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని పరామర్శించి ఆర్థిక చేయూతనిచ్చారు. కాంగ్రెస్ పార్టీ కేవలం ఓట్లకోసం పరిమితం కాకుండా కష్టసుఖాల్లో అండగా ఉండి పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని వారి కుటుంబానికి భరోసా కల్పించారు. ఈపరామర్శలో కొర్లకుంట మాజీ సర్పంచ్ ముక్కెర రాంనారాయణ గౌడ్, బీసీసెల్ మండల ఉపాధ్యక్షుడు ముక్కెర రాజు, కొర్లకుంట గ్రామశాఖ అధ్యక్షుడు ఓదెల శ్రీను, బోల్లెడ్ల వెంకటయ్య, తైనేని సంపత్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.



# కొనసాగుతున్న అంగన్‌వాడీ టీచర్ల నిరవధిక సమ్మె



**మహాముత్తారం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

మహాముత్తారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు అంగన్‌వాడీల నిరవధిక సమ్మె కొనసాగుతుంది. ఈసందర్భంగా అంగన్‌వాడీలు మాట్లాడుతూ..ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో అంగన్‌వాడీల పాత్రను ప్రభుత్వం మర్చిపోయిందన్నారు. కార్మికులను బలహీన పర్చేందుకు ప్రభుత్వం కుట్రపనుతుందని ఆరోపించారు. ఇప్పటికైన ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం గుర్తింపు పొందిన సంఘాలతో చర్చలు జరుపాలని డిమాండ్ చేశారు. ఈనిరవధిక ధీక్షలో మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బంది కలిగించకండి

**○ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ○హన్మకొండ చౌరస్తాలో పార్కింగ్ స్థలాల పరిశీలన**



హన్మకొండ,ప్రభాతవార్త

పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా హన్మకొండ చౌరస్తా,బస్టాండ్ జంక్షన్‌లో రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్‌తో కలిసి రాష్ట్ర ప్రభుత్వచీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ పార్కింగ్ ప్రాంతాలను, రోడ్ల వెడల్పుకు సంబంధించిన పనులను శుక్రవారం పరిశీలించారు.చౌరస్తాకు సంబంధించిన టువంటి చిరువ్యాపారులతో ఆటో డ్రైవర్లతో మాట్లాడారు.ట్రాఫిక్ లా అండ్ ఆర్డర్ అధికారులతోని కలిసి పరిశీలించారు.పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి ట్రాఫిక్‌లో రెగ్యులరైజ్ చేసినట్లయితేచిరువ్యాపారులకు గానీ,ప్రజలకు గానీ,ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉంటుందని అన్నారు.ప్రజలందరూ కూడా సహకరించాలని కోరారు.వినాయక నిమజ్జనం తర్వాత అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్,చీకటి ఆనంద్,బిఆర్ఎస్ నాయకులు పులి రజనీకాంత్,పోలీస్ అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆపన్న హస్తం యూబ్లడ్ ఆప్

**షైన్ విద్యాసంస్థల చైర్మన్ మునగల కుమార్ యాదవ్**

హన్మకొండ,ప్రభాతవార్త

యూబ్లడ్ ఆప్ అనేది ప్రాణాపాయ స్థితిలో పేషెంట్ డోనర్ మధ్య వారధిగా పని చేస్తుందని షైన్ విద్యాసంస్థల చైర్మన్ మునగల కుమార్ యాదవ్ అన్నారు.శుక్రవారం షైన్ రెసిడెన్షియల్ స్కూల్ ఎర్రగట్టు గుట్ట క్యాంపస్‌లో చిలువేరు శంకర్ ఆధ్వర్యంలో యూబ్లడ్ ఆప్ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఎమర్జెన్సీ సమయంలో రక్తం అందక చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి పరిస్థితుల్లో యూబ్లడ్ ఆప్ అనేది ప్రముఖ పాత్రపోషిస్తుందని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ యూబ్లడ్ ఆప్ డౌన్లోడ్ చేసుకోవాలని మరో 10మందికి అవ గాహన కల్పించాలని కోరారు.ఈ సందర్భంగా యూబ్లడ్ ఫౌండర్‌డాక్టర్ జగదీశ్‌ను షైన్ విద్యా సంస్థల చైర్మన్,డైరెక్టర్లు అభినందించారు. కార్యక్రమంలో షైన్ డైరెక్టర్లు జక్కుల శ్రీనివాస్‌యాదవ్, రాజేంద్రకుమార్‌యాదవ్,యూబ్లడ్ ఆప్ ఫౌండర్ జగదీశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు వరం గృహలక్ష్మీ పథకం

**కేసీఆర్‌కు అండగా నిలవాలి**
**సాకారమైన పేదల సొంతింటి కల**
**ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



పరకాల,ప్రభాతవార్త

గృహలక్ష్మీ పథకంతో నిరుపేదలకు సొంతింటి కల సాకారం అవుతుందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పరకాల మండలంలోని 266,నడికూడ మండలంలోని 333,పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 362మందికి గృహలక్ష్మీ లబ్దిదారులకు మంజూరు పత్రాలనుజిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో కలిసి ఎమ్మెల్యే లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.గృహలక్ష్మీ పథకం ఇళ్లు లేని నిరుపేదలకు వరంగా మారిందని,సీఎం కేసీఆర్ నిరుపేదలకు మంచి చేయాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని రూపొందించినట్లు చెప్పారు.ఖాళీ స్థలం ఉండి ఇళ్లులేని అర్హులైన నిరుపేదలందరికిగృహలక్ష్మి పథకం కింద రూ.3లక్షలను అందించేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని ఈ విషయంలో ఎవరు ఆందోళన చేందాల్సిన అవసరం లేద న్నారు. గృహలక్ష్మి పథకం లబ్దిదారులు ఇంటి నిర్మాణ పనులు చేట్టాలని కోరారు.పనులు ప్రారం భమైతే లబ్దిదారుల ఖాతాలలో ప్రభుత్వం డబ్బు లను జమ చేస్తుందని పేర్కొన్నారు. బిజెపి, కాంగ్రెస్‌ల కథ కంచికి చేరిందనే విషయాన్ని మరిచిపోయి ప్రజలకు మాయ మాటలు చెప్పి పబ్బం గడుపుకోవడానికి వస్తున్నారని నిప్పులు చెరిగారు. కార్యక్రమంలో పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత,వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు, మార్కెట్ చైర్మన్ నిప్పాని హైమావతి, జడ్పీటీసీ చిరువేరు మొగిళి,ఎంపీపీ తక్కళ్లపల్లి స్వర్ణలత,మండలాల ప్రజా ప్రతినిధులు, అధికారులు,సొసైటీ చైర్మన్లు,కమిటీ సభ్యులు,రైతుబంధు కన్వీనర్లు, సభ్యులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఉషా దయాకర్ రావు పరామర్శ



రాయపర్తి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఐత యాకయ్య, కొండేటి రత్నం, ఐత చంద్రమ్మ, వంజల భద్రయ్య గౌడ్‌లు ఇటీవల అనారోగ్యంతో మరణించగా శుక్రవారం బాధిత కుటుంబాలను ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్స న్,రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఉషాదయాకర్ రావు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో వారి వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నరసింహ నాయక్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, పాక్స్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీ ఐత రాంచందర్, జిల్లా నాయకురాలు వనజ రాణి, మండల నాయకులు మచ్చ సత్యం, పోగుల కొండ వేణు, పీరని వెంకన్న, ఎండి అక్బర్, ముద్రబోయిన సుధాకర్, చందు రాము యాదవ్, ఉబ్బాని సింహాద్రి, ఐత రవి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఎర్రబెల్లి గెలుపు కోసం పనిచేయాలి



రాయపర్తి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేయాలి అని మండల ఎన్నికల ఇంచార్జ్ గుడిపూడి గోపాల్ రావు శుక్రవారం మండలంలోని గట్టికల్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో గ్రామ అభివృద్ధి పనుల మీద సమీక్షా సమావేశం నిర్వహించారు.రాబోయే ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు అందరు సమన్వయంతో పని చేసి మంత్రి ఎర్రబెల్లి గెలుపులో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవాత్ నరసింహ నాయక్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల నాయకులు ఎలమంచి శ్రీనివాస రెడ్డి, చెవ్వు కాశీనాథం, చిన్నాల లక్ష్మీనారాయణ, దాసరి శ్రీనివాస్, సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.




# ప్రధాని మోడీ సాధించలేనిది ఏదీ లేదు



హన్మకొండ,ప్రభాతవార్త

ప్రధాని నరేంద్రమోడీ సాధించలేనిది ఏదీ లేదని బిజెపి పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ గురువారం ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు.లోకసభలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందడం ఒక శుభ పరిణామమన్నారు.నారీశక్తి వందన్ అధినియం పేరిట తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లు ఒక చారిత్రక సంబరమన్నారు.ఒక విప్లవాత్మక బిల్లు నేడు లోక్ సభలో ఆమోదం పొందడం భారతదేశ చరిత్రలోనే ఒక మహత్తర సంఘటన అన్నారు.గత 75 ఏళ్లలో ఎన్నో విధాలుగా మహిళ బిల్లు కొరకు చర్చలు జరిగాయని రాజ్యసభలో కూడా ఒకసారి మహిళ బిల్లు ఆమోదించబడింది.కానీ అనాడు కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షాల స్వలాభం కోసం వారు చేసిన రాజకీయాల కారణంగా ఆ యొక్క బిల్లు ఆమోదం పొందలేదన్నారు.నేడు మోడీ నాయకత్వంలో భారత మహిళలకు లోకసభలో,రాష్ట్ర అసెంబ్లీ సీట్లలో మహిళలకు స్థానాలను రిజర్వ్ చేసి వారికి కానుకగా అందించిన గొప్ప నాయకుడు మోడీ అని కొనియాడారు.ఈ సందర్భంగా నా తోటి మహిళామనులందరికీ అభినందనలు తెలియజేశారు.మహిళ ఆధారిత దేశ అభివృద్ధి దిశగా ఇది మరో కీలక అడుగు అన్నారు.ఈ బిల్లు రాజ్యసభలో కూడా ఆమోదం పొంతుతుందని నమ్మకం ఉందనిపేర్కొన్నారు.

# అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పది

**ఎన్పిడిసిఎస్ సి.యం.డి అన్నమనేని గోపాల్‌రావు**



హన్మకొండ,ప్రభాతవార్త

అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని ఎన్ పిడిసిఎస్ సి.యం.డి అన్నమనేని గోపాల్‌రావు అన్నారు. గురువారం హన్మకొండ నక్కలగుట్టలోని విద్యుత్ గెస్ట్ హౌజ్‌లో నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ వివిధ అసోషియేషన్స్ సంఘాల ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ హన్మకొండ సౌజన్యంతో తలసేమియ వ్యాధిగ్రస్తుల కోసం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ పిడిసిఎస్ సి.యం.డి అన్నమనేని గోపాల్‌రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసిరక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఇంత భారీగా తరలి వచ్చి విద్యుత్ ఉద్యోగస్తులందరు రక్తన్ని ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.తలసేమియ వ్యాధి ముఖ్యంగా చిన్న పిల్లలకు వస్తుందని అని ఇది వారసత్వముగా వచ్చే రక్త రుగ్మత దీనికి రక్తం ఎక్కించడమే చికిత్స అని వారిని ఆదుకోవడానికి రెడ్ క్రాస్ చేస్తున్న కృషి శ్లాఘనీయమన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ వెంకటేశ్వర్‌రావు, శ్రీపి. గణపతి, సంధ్యారాణి, మోహన్‌రెడ్డి,ఇంచార్జ్ తిరుపతిరెడ్డి, సదర్‌లాల్, మధు సూదన్, మోహన్‌రావు,కిషన్,వెంకటరమణ,వేణుమాదవ్,రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం

**ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



పరకాల,ప్రభాతవార్త

నిరుపేదలకు ఎల్లవేళలా అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో పరకాల మున్సిపాలిటీ పరకాల, నడికూడ, ఆత్మకూరు, దామెర మండలాలకు చెందిన 32మంది లబ్దిదారులకు రూ.19.84లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు.అన్ని వర్గాల అభివృద్ధి కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని గుర్తు చేశారు.సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ ప్రభుత్వానికి శ్రీరామరక్షగా నిలుస్తాయని అన్నారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు రాజీనామా..
## కాంగ్రెస్‌లో చేరిన కూరగాయల మార్కెట్ ప్రెసిడెంట్



నర్సంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

కమాపురంలో బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో కూరగాయల మార్కెట్ ప్రెసిడెంట్ కంచు రవి చేరినారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని 500కే గ్యాస్ 5 లక్షల రూపాయల ఇల్లు పథకాలు అమలు చేస్తానని నర్సంపేట మాజీ శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి అన్నారు. శుక్రవారం నర్సంపేట పట్టణం కమలాపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట కూరగాయల మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ కంచు రవికుమార్ మాజీ వార్డు మెంబర్ మద్దికుంట్ల యాదగిరి,అల్లంశెట్టి సోమయ్య కమలాపురం బీఆర్ఎస్ పార్టీ కారదర్శి పోత రాజు బాలరాజు, మాజీ సోసైటీ బత్తిని సాంబయ్యతో పాటు 50 కుటుంబాలు శుక్రవారం మాజీ శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.అనంతరం దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ 9 సంవత్స రాలుగా ప్రజలను మభ్యపెడుతూ ఎన్నికల సమయం ఆసన్నమైన వేల పథకాల పేరుతో ప్రజల ఓట్లను దండుకునే ప్రయత్నం చేస్తున్నారని టిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో 10 లక్షల రూపాయాలతో ఆరోగ్య శ్రీ పథకం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ,పోటీ పరీక్షలకు విద్యార్థులకు యువతకు 5 లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం,గ్యారంటీ పథకాలు ఆమలు చేస్తామని కమలాపురం గ్రామానికి పూర్తి స్థాయిలో అండదండగా ఉంటానని గ్రామాన్ని అభివృద్ధి చేసింది నేనే అని బీఆర్ఎస్ ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే తట్టెడు మట్టి ఎత్తలేదని అన్నారు.పార్టీలో చేరిన వారి పేర్లు తడిచేర్ల వీరయ్య, వడిచెర్ల రాజు, గాడుదుల కుమారస్వామి, వింతల రాంరెడ్డి బాలు, దేశబోయిన వెంకన్న, ఆవుల మధు, ఆళ్ల నాగరాజు, ముత్తినేని సాయిరాజు, ముత్యం రాజు, బడిచర్ల విజేందర్, వడిచెర్ల చిన్న వీరన్న, వడిచర్ల సాయి, బండి కార్తీక్, వడిచర్ల నాగరాజు, దొంగల కుమార్, వడిచెర్ల సురేందర్, గాదగోని అశోక్, గాదగోని వీర సోమన్న, గాదగోని రాకేష్, వడిచెర్ల వీరన్న, మోడే మహేష్, గాదగోని శ్రీను, ముత్తినేని కృష్ణస్వామి, దేశబోయిన బాలయ్య, ఆకుల వీరన్న, కదిర రాంబాబు, బంగారు రాజు, బాసాని రవీందర్, వావిలాల శివకుమార్‌లు చేరారు.కమలాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్తినేని వెంకటేశ్వర్లు, కంచర్ల వెంకటేశ్వర్లు, పూజారి సారంగం, ఏషిపోయిన వెంకన్న, మచ్చ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ తక్కల్లపెల్లి రవీందర్ రావు, పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, బీసీ సెల్ చైర్మన్ ఓర్సు తిరుపతి, మహిళ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, నాయకులు పాల్గొన్నారు.




## తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు

**-జాగృతి కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన గ్రామీణ సీఐ కిషన్**



నల్లబెల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

కన్న తలిదండ్రులను ఇబ్బంది పెడుతున్న ఎవరిపై అయినా కఠిన చర్యలు తప్పవని నర్సంపేట గ్రామీణ సీఐ కిషన్ పేర్కొన్నారు. మండలంలోని మేడపల్లి గ్రామంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆదేశానుసారం జాగృతి కళాబృందంచే ప్రజలకు అవగాహన కల్పించే అనేక అంశాలను తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామీణ సీఐ కిషన్ మాట్లాడుతూ కనిపెంచిన తల్లిదండ్రులను వృద్ధాప్యంలో కొంతమంది ఇబ్బందులకు గురి చేస్తున్నారని అలా చేయడం మంచిది కాదని వారిని కంటికి రెప్పాలా చూసుకోవడం కొడుకుల బాధ్యతని ఆయన పేర్కొన్నారు.బాల్య వివాహాలు చేయడం ప్రోత్సహించడం చట్ట విరుద్ధమని ఇలాంటి వాటికి పాల్పడిన వారికి సైతం కఠిన చర్యలు తప్పవన్నారు.యువత గుట్కా గంజాయి డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలను అలవాటు పడి భవిష్యత్తును కోల్పోయి దుర్భర జీవితం అనుభవించడం బాధాకరమన్నారు.యువత ఇలాంటి చెడు వ్యసనాలను మాని సన్మార్గంలో నడవాలని ఆయన కోరారు.రోడ్ల పై ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణమే 100కు సమాచారం అందిస్తే వెంటనే పోలీస్ శాఖ ప్రమాదం జరిగిన చోటికి చేరుకొని క్షతగాత్రులను కాపాడడం జరుగుతుందన్నారు.ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వలన దొంగతనాలు తదితర నేరాలకు సంబంధించిన సంఘటనలను అరికట్టవచ్చు అన్నారు.ప్రజలకు సేవకులే పోలీసులని మీ రక్షణ కొరకు పోలీసులను ఎల్లవేళాలా సంప్రదించవచ్చిని ఆయన కోరారు.అనంతరం జాగృతి కళాబృందం ఆధ్వర్యంలో చేపట్టిన పల్లె సుద్దులు నాటికలు పాటలు,గ్రామస్తులను ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లావుడియా తిరుపతి, స్థానిక ఎస్ఐ రాజేశ్వరి, పోలీస్ సిబ్బంది, జాఘితి కళాబృందం ఇన్చార్జ్ ఏఐఎస్ఐ నాగమణి, సభ్యులు విలియమ్స్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, శ్రీనివాస్, విక్రమ్ రాజ్, చిరంజీవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ముస్లిం డిక్లరేషన్ సభను విజయవంతం చేయండి

**-షేక్ జావిద్**



నర్సంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

నర్సంపేట ఈ నెల 24వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు వరంగల్ అబ్బుస్ ఫంక్షన్ హాల్ ఎల్బీనగర్‌లో జరుగు ముస్లిం డిక్లరేషన్ సభను విజయవంతం చేయాలని ప్రముఖ ముస్లిం నాయకులు షేక్ జావిద్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాలలో 60 లక్షలకు పై చిలుకు ముస్లిం జనాలు కలిగి ఉన్నాము.దాదాపు 16 శాతం కలిగినటువంటి ముస్లింలకు రాజకీయంగా చట్టసభలో ప్రాధాన్యత ఇవ్వకపోవడం విచారకరం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా 10 ఎమ్మెల్యే స్థానాలు 3 ఎంపీ స్థానాలు ఎమ్మెల్సీ స్థానాలు నామినేట్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని అదేవిధంగా ముస్లిం శాఖలో జరుగుతున్నటువంటి అన్నయ్య అన్యాయంపై ముస్లింల సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా ముస్లిం డిక్లేర్ సమావేశం జరుగుతున్నాయి.సమావేశానికి ముస్లిం మేధావులు, ఉద్యోగ స్తులు, వ్యాపారస్తులు, విద్యావంతులు, నిరుద్యోగులు మరియు చిన్న చిన్న ప్రజా ప్రతినిధులు హాజరు కావలసిందిగా షేక్ జావిద్ కోరారు.

## ఎస్‌కే ముక్తార్ పాషా 3వ వర్ధంతి సభలను జరపండి



నర్సంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యుడు,ఐఎఫ్‌టియు జాతీయ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే ముక్తార్ పాషా 3వ వర్ధంతి సభలను సెప్టెంబర్ 24 నుండి 30 వరకు గ్రామ గ్రామాన నిర్వహించాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నర్సంపేట డివిజన్ కమిటీ పలుపునిచ్చారు. శుక్రవారం నర్సంపేట పార్టీ కార్యాలయంలో పాషా వర్ధంతి పిలుపు పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి ఎలకంటి రాజేందర్ మాట్లాడుతూ చదువుకునే రోజుల్లో పిడిఎస్‌యు ఉద్యమాల ద్వారా రాజకీయ చైతన్యం పొంది అంచలం చలుగా ఎదిగి సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ నాయ కులుగా,భారత కార్మిక సంఘాల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ అనారోగ్య కారణాల రీత్యా మరణించారని,నమ్ముకున్న రాజకీయాల కోసం 40 సంవత్సరాల పాటు విప్లవమే శ్వాసగా ఆశగా జీవించాడని,ప్రతిఘటనా పోరాట వారసత్వాన్ని కొనసాగించాడని అన్నారు.సెప్టెంబర్ 24న అల్లిగూడెంలో పాషన్న 3వ వర్ధంతి సందర్భంగా జరిగే సభలో ప్రజలు అదిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.పాసన్న 3వ వర్ధంతి సభలను గ్రామ గ్రామన జరపాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు గట్టి కృష్ణ, సాంబయ్య, సమ్మయ్య, సారంగపాణి, భద్రాజి పివైఎల్ జిల్లా నాయకులు సుమన్, మధు, భిక్షపతి, పిడిఎస్‌యు డివిజన్ కార్యదర్శి గుర్రం అజయ్ పాల్గొన్నారు.

## మోకుదెబ్బ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

**-మోకు దెబ్బ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి రమేష్ గౌడ్**



నర్సంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

అక్టోబర్ 3న నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగే గౌడ హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర 3వ మహాసభలను ,జయప్రదం చేయాలని మోకుదెబ్బ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి అనంతుల రమేష్ గౌడ్ పిలుపు నిచ్చారు.పట్టణంలోని ఆర్ అండ్ అతిథి గృహం ఆవరణలో మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకన్న గౌడ్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది.ముఖ్య అతిథిగా విచ్చేసిన రమేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కుల దామషా ప్రకారం చట్ట సభలో అవకాశాల కోసం గౌడ కులస్తులు పోరాటం చేయాలన్నారు.రాష్ట్రంలో 12 శాతం ఉన్న గౌడులకు ఏ రాజకీయ పార్టీ ఎమ్మెల్యే,ఎంపి స్థానాలు కేటాయించడం లేదని ఆరోపించారు.ఓట్లు మనవి,సీట్లు ఇతర కులస్తులు పొంవు రాజ్యం ఎలుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్, రాష్ట్ర నాయకులు మచ్చిక రాజు గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, మాచర్ల ఐలుమల్లు గౌడ్, గంప రాజేశ్వర్ గౌడ్, శీలం వీరన్న గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, దొంతి సంతోషన గౌడ్, మచ్చిక నర్సయ్య గౌడ్, జూలూరి హరిప్రసాద్ గౌడ్, బోడిగే మల్లేశం గౌడ్, జునూరి నరేష్ గౌడ్, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గడ్డం సమ్మయ్య గౌడ్, గండి యాదగిరి గౌడ్, కందుల శ్రీనివాస్ గౌడ్, కల్లెపు వెంకట్ నారాయణ గౌడ్, గోపగాని శోభన్ గౌడ్, పెరుమాండ్ల రాజు కుమార్ గౌడ్, వడ్లకొండ రాజకుమార్ గౌడ్, ఎరుకొండ సదయ్య గౌడ్, కొయ్యేడి సనత్ కుమార్ గౌడ్, సట్ల సురేష్ గౌడ్, మేరుగు రమేష్ గౌడ్, ఎరుకొండ కర్ణాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుంకుమ పూజా కార్యక్రమం



నల్లబెల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్క రించుకొని శుక్ర వారం నల్లబెల్లి మండల కేంద్రం లోని శ్రీ గణేశా షాపింగ్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో శుక్రవారం మహిళలచే ఘనంగా ప్రత్యేక కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.మహిళలు సుమారు రెండు గంటల పాటు కుంకుమ పూజలో పాల్గొని అనంతరం గణపతి దేవుని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.మండలంలోని అన్ని గ్రామాలలో వెలిసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.5వ రోజు భజనలతో గణపతి మండపాలు భక్తులతో కిటకిటలాడుతూ మారుమోగాయి.నిర్వాహకులు సంబంధిత అర్చకులు పూజారులు పూజల అనంతరం ప్రసాద వితరణ చేపట్టారు.మరికొన్ని చోట్ల భారీగా అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

## కవిత పోరాట ఫలితంగానే మహిళలకు 33 శాతం రిజర్వేషన్



నర్సంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత చేసినటువంటి పోరాట ఫలితంగానే నేడు పార్లమెంట్‌లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ సాధించినట్లు భారత జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తడిగొప్పుల మల్లేష్ అన్నారు.బిల్ పాస్ అవ్వడంతో దేశంలోని ఎంతోమందికి చట్టసభలలో పాల్గొనే అవకాశం దక్కడానికి కృషి చేసిన కల్వకుంట్ల కవితకి భారత జాగృతి విద్యార్థి లోకం పక్షాన ప్రత్యేకమైనటువంటి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్మార్థి జిల్లా నాయకులు తడిగొప్పుల ప్రవీణ్, వసంత, దివ్య, అస్మిత, అశ్విని, మమత, శ్వేత, అనూష, సుమలత, శ్రీలత, శిరీష, లత, లావణ్య, అక్షయ, కీర్తన, నికిత, అఖిల, సుస్మిత, సోనియా, శ్రీదేవి, మౌనిక, మమత, రాధి, అమూల్య, వైష్ణవి, ప్రసన్న, శ్రావణి, సోని, తదితర విద్యార్థి నాయకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నియోజకవర్గమే నా ఇల్లు ప్రజలే నా కుటుంబం

**100 మంది యువకులు కాంగ్రెస్‌లో చేరిక**

**డబ్బు సంచులకు ప్రజాసేవకు మధ్య పోటీ**

**కాంగ్రెస్ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి ములుగు నియోజకవర్గం ఎమ్మెల్యే సీతక్క**



**ములుగు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** ములుగు నియోజకవర్గమే నా ఇల్లు, ప్రజలే నా కుటుంబమని కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ గార్డెన్‌లో బానోతు రవిచందర్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన యువజన కాంగ్రెస్ ములుగు మండల విస్తృత స్థాయి సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమారు 100 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆ పార్టీ వర్గాలు పేర్కొన్నారు. పార్టీలో చేరే యువకులను సీతక్క పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక రోడ్డున పడే పరిస్థితి ఉందని, ఐదేళ్ల క్రితం నిరుద్యోగ్య భృతి పేరుతో ఓట్లు దండుకున్న కేసిఆర్ ఇప్పటికీ అమలు చేయలేదని విమర్శించారు. మాయ మాటలతో ప్రజలను మభ్యపెట్టడం, ఓట్లు దండుకోవడం తప్పా సిఎం కేసిఆర్ ప్రజలకు చేసింది ఏమి లేదని, ప్రజా సేవకు, డబ్బు సంచులకు మధ్య యుద్ధం మొదలైందని సీతక్క తెలిపారు. పదేళ్లలో చేయని అభివృద్ధి మళ్లీ గెలిస్తేనని అనడం ప్రజలు నమ్మరని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి కుచన రవళి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, నియోజకవర్గ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి, వర్కింగ్ ప్రసిడెంట్ బండి మధు, జిల్లా అధికార ప్రతినిధి వంశీకృష్ణ, ఉపాధ్యక్షులు పతి రాము, స్వామి సుమారు 600 మంది యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫీజు దీక్ష



**దీక్షా శిభిరం ప్రారంభించిన వాసుదేవ రెడ్డి**

**ములుగు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** పెండింగ్‌లో ఉన్న 5177 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ విడుదల చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో శుక్రవారం ఫీజు దీక్ష చేపట్టారు. ఈ దీక్షా శిభిరంను టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వాసుదేవ రెడ్డి ప్రారంభించారు. ఫీజు దీక్షా శిభిరాన్ని ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు రత్నం రాజేందర్ విరమింపజేశారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్‌లు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అమలు చేయాలని జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం మీద దీక్షా శిభిరం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ఫీజు దీక్షా శిభిరంలో జిల్లా కార్యదర్శి టిఎల్. రవి, జిల్లా అధ్యక్షులు గుగులోతు రమేష్ నాయక్, ఎస్ఎఫ్ఐ నాయకులు భైరేష్, యుగెందర్, శివ, మానస, పూజిత, తిరుమ లతో పాటు 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం కేసిఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ బాబు నేతృత్వంలో నాగజ్యోతి గెలుపుకు కృషిచేస్తా**

**ఇంచర్ల సర్పంచ్ మోరె రాజయ్య**



**ములుగు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కల్వకుంట్ల తారక రామారావు తోనే అభివృద్ధి సాధ్యమని ఇంచర్ల గ్రామ సర్పంచ్ మోరె రాజయ్య అన్నారు. ములుగు మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, మేడారం రివ్యూ కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన మంత్రుల కాన్వాయ్ ఆపాల్సి ఉండగా, జవహర్ నగర్ ఎర్రిగట్టమ్మ దగ్గర భద్రత కారణాల దృష్ట్యా మంత్రుల కాన్వాయ్ ఎర్రిగట్టమ్మ వద్ద ఆపలేకపోయామని, ఈ విషయంపై తాను బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు వారికి వివరించగా సంతృప్తి చెందిన ఒక ప్రకటన విడుదల చేశారు. ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు సారధ్యంలో పనిచేస్తానని రాజయ్య తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ ్యర్థి బడే నాగజ్యోతి గెలుపుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద అన్నదానం



**వెంకటాపూర్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** మండలంలోని పాలంపేట గ్రామంలో ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద శుక్రవారం అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ డోలి రజిత శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ కుంక జనార్ధన్‌లు అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అన్నదాత బండి సురేందర్, మాజీ సర్పంచ్ ఆకిరెడ్డి రామ్మోహన్ రావు, ఆలయ కమిటీ సభ్యులు మార్క రాజు, ఎం. శ్రీనివాస్, బిక్షపతి, సారంగం, రాజు, విక్రమ్, కె. శ్రీనివాస్, శంకర్, మహేష్, శేఖర్, విజయ్ పాల్గొన్నారు.

# డీఈఓ కార్యాలయం వద్ద వంట కార్మికుల ధర్నా

**వంట కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి**

**సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి జంపాల రవీందర్**



**ములుగు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** మధ్యాహ్న భోజన వంట కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని కోరుతూ ఏఐటియుసి, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ అండ్ యూనియన్ ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి జంపాల రవీందర్ ఆధ్వర్యంలో వంట కార్మికులు క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్ధం సుదర్శన్ రెడ్డికి పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా పాఠశాలలో మధ్యాహ్న భోజన వంట కార్మికులుగా పనిచేసు ్తన్నప్పటికీ వారికి కనీస వేతనలు చెల్లించడం లేదని అన్నారు. నెలకు కేవలం రూ. 1000 లు మాత్రమే చెల్లిస్తు శ్రమదోపిడి చేస్తున్నారని, పెంచిన వేతనాలు, పెండింగ్ బిల్లులు చెల్లిచడం లేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు బండి నర్సయ్య, నాయకులు పైడిబాబు, శ్యాం సుందర్,

# జ్ఞానవంతులకే ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయి



**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** జ్ఞానవంతులకే ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయి అని ప్రొ. ఆనంద్ కిషోర్ అన్నారు. వడ్డేపల్లి హన్మకొండ పింగిలి ప్రభుత్వ మహిళ కళాశాల స్వయం ప్రతిపత్తిలో శుక్రవారం మొదటి సంవత్సరం చదువుతున్న ఫిజికల్ సైన్స్ విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐటీ ప్రొ. ఆనంద్ కిషోర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చంద్రమౌళి అధ్యక్షత వహించి విద్యార్థులను కళాశాలలో జరిగే సాంస్కృతిక వ్యాసరచన ఎన్ఎస్ఎస్ ఎన్సీసీ వంటి బహుముఖ రంగాలలో జరిగే అన్ని అంశాలలో ముందుండాలని విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కళాశాలల స్థాయిలో ప్రతీ సంవత్సరం రీసెర్చ్ ప్రాజెక్టు వర్క్‌లో నిర్మాణం జరుగుతుందని అందులో రాష్ట్రస్థాయిలో ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులు ఇస్తారని ఎప్పటిలాగానే వాటిలో పాలొనగని కళాశాలకు మంచిపేరు తేవాలని సూచించారు. ప్రొ. ఆనంద్ కిషోర్ మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు బహుముఖ ప్రజ్ఞావంతులుగా ఉంటేనే పోటీ ప్రపంచంలో రాణించగలుగుతారని కేవలం సర్టిఫికెట్లు సాధించడంతోటే సరిపోదని అన్నారు. సంబంధిత కోర్సులలో జ్ఞానమును సంపాదించి ఉండాలని అన్నారు. అలాంటి జ్ఞానవంతులకు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఫిజికల్‌సైన్స్ విభాగాధిపతులు డాక్టర్‌స్నేహలతరెడ్డి, డా. మాధవి నిర్వహించగా కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. జి. సుహాసిని, పరీక్షల నియంత్రణ అధికారి డా. డి. రామకృష్ణారెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. డి. పార్వతి, అధ్యాపక బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఈనెల 27న డిగ్రీ ఆరవ సెమిస్టర్ ఇన్‌స్టెంట్ పరీక్ష

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** కేయూ డిగ్రీ ఆరవ సెమిస్టర్ ఇన్‌స్టెంట్ పరీక్షా ఈనెల 27వ తేదీ(బుధవారం) మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల మధ్యజరుగుతాయని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి. మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ ఎం. తిరుమలదేవి ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ చూడవచ్చునని అందులో పేర్కొన్నారు.

# లక్ష్మీదేవిపేటలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

**గృహిణి చంద్రగిరి పద్మకు సన్మానం**

**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**గ్రామపంచాయతీ సర్పంచ్ గట్టు కమారస్వామి**



**ములుగు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామంలో సర్పంచ్ గట్టు కుమారస్వామి ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం చేపడుతున్నారు. గ్రామంలోని రాజేశ్వర్ రావు పల్లె గ్రామంలో వీధులను ఆయన శుక్రవారం పరిశీలించి, పరిశుభ్రతను పాటిస్తున్న వారిని అభినందించారు. అందులో భాగంగానే ఇంటి ఆవరణలో కూరగాయలు పెంపకం చేపడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటున్న సింగిల్ విండో డైరెక్టర్ చంద్రగిరి రాజయ్య భార్య చంద్రగిరి పద్మను ఆయన శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే మనకు రోగాలు రావాలని, ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, ఆశావర్కర్లు అలుగోజు సబిత, బీరెల్లి కవిత, పంచాయతీ సిబ్బంది వేల్పుగొండ రమ, పాలకుర్తి సురేశ్ పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముట్టడించిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి



**ములుగు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పిల ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టరేట్‌ను శుక్రవారం ముట్టడించారు. ఈ సందర్భంగా ములుగు అడిషనల్ కలెక్టర్ వెంకన్నకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయ కులు గుగ్గిళ వీరయ్య మాదిగ, ఏకు శంకర్ మాదిగ, నెమలి నర్సయ్య మాదిగ, జన్ను రవి మాదిగలు హాజరై మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని మాయ మాటలు చెప్పడం జరుగుతుందని, జూలై 8న మంద కృష్ణ మాదిగ నరేంద్రమోడీతో భేటీ అయినప్పుడు వర్గీకరణ హామీ ఇచ్చి విస్మరించారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ న్యాయపరమైన డిమాండ్ అని, బిల్లు ప్రవేశపెట్టకుంటే బిజెపి నాయకులను గ్రామాల్లో తిరుగనీయమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# తల్లీ బిడ్డల క్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కొడకండ్ల, సెప్టెంబరు 22 ప్రభాతవార్త : పోషణమాసం సందర్భంగా మండలస్థాయి సమావేశం శుక్రవారం ఏడునూతుల రైతువేదికలో నిర్వహించారు. ఈసమావేశంలో ముఖ్య అతిథులుగా వైస్ ఎంపీపీ మేటి వీరసోములు, డాక్టర్ పేరం వర్షిని, ఐసీడీపీవో విజయలక్ష్మీ హాజరై మాట్లాడుతూ గర్భిణీ దశలో ఉన్నప్పుడు ఆకుకూరలు, పప్పు దినుసులు, చిరుధాన్యాలు, పోషక విలువలతో కూడిన ఆహారం గర్భిణీలు తీసుకున్న ఎడల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా ఎటువంటి అంగవైకల్యం లేకుండా పుడతారని గర్భిణీ దశ మొదలు నుంచి పిల్లవాడు రెండు సంవవత్సరాల వరకు ఉన్న దశను వేయి రోజుల ప్రాముఖ్యతగా అభివర్ణించారు. అదేసమయంలో బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించాలని తద్వారా అనారోగ్యాలు దరిచేరవని తల్లిబిడ్డలు తగిన సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియచేశారు. గ్రామాల్లో లోప పోషణ లేని



పిల్లలను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యంగా సెప్టెంబరు పోషణ మాసం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతీ ఏటా నిర్వహిస్తు వస్తున్నాయని, లోప పోషణ లేని పిల్లలను సమాజానికి అందించడంలో అంగన్‌వాడీ టీచర్లు ఆశాలు తల్లియొక్క ప్రాముఖ్యత ఎక్కువ ఉందని గుర్తుచేశారు. సూపర్‌వైజర్ సరళ మాట్లాడుతూ ప్రతీ రోజు అంగన్‌వాడీ సెంటర్లు ఇచ్చే పాలు, గుడ్లు ఆరోగ్యలక్ష్మీ పథకం కింద ఒకపూట భోజనం చేయాలని, గర్భిణీ బాలింతలకు ఈ సమావేశంలో సూచించారు. కార్యక్రమంలో పోషణ అభియాన్, బ్లాక్ కోఆర్డినేటర్ నేతి సోమయ్య, లక్ష్మీనారాయణ, మండల అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఆయాలు, మహిళా కేసు వర్కర్లు, ప్రకాష్, హెచ్‌ఎంలు మురళీకృష్ణ, గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

## సాయినగర్ గణేష్ మండపంలో కుంకుమపూజ

జనగామ టౌన్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :



జనగామ జిల్లాకేంద్రంలోని సాయినగర్‌లో గణనాథుని నవరాత్రుల సందర్భంగా బొజ్జగణపయ్యకు శుక్రవారం అయ్యగారు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా సాయినగర్‌కు చెందిన మహిళలు 50మంది హాజరై గణనాథునికి ప్రత్యేకంగా అలంకరణ చేసి దూప, దీప నైవేద్యాలు సమర్పించి పూజలు చేశారు. ఈసందర్భంగా మహిళలు కుంకుమార్చన చేశారు. కార్యక్రమంలో గొట్టం రజిత, జాల సరిత, గోదల రమాదేవి, కందుల ఉమారాణి, ఎస్.సుజాత, కొత్తపల్లి శోభ, మన్నె వసంత, వై.సంధ్య, చిట్టిమల్లె సరోజన, డి.పూలమ్మ, దాసి సరోజన, కొత్తపల్లి మంజుల, ఎన్.ఈశ్వరీబాయ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి సహాయం

తరిగొప్పుల, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :



మండలకేంద్రంలోని అక్కరాజుపల్లి గ్రామంలో మంచినీళ్లపోచయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని రెయిన్‌బో యూత్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించి బియ్యం, నూనె నిత్యావసర సరుకులు అందచేశారు. ఈసందర్భంగా గ్రామానికిచెందిన ఆర్మీ జవాన్ నరేష్ బాధిత కుటుంబానికి సానుభూతికి రూ.10వేలు ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బోగం అనూప్, వర్కింగ్ ప్రెసిడెంట్ జొన్నగోని రవీందర్, కోఆర్డినేటర్ జొన్నగోని రాజు, సభ్యులు రాజేందర్, తరుణ్, అక్తర్ పాల్గొన్నారు.

## మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనసత్కారం

దేవరుప్పుల, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలకేంద్రం కామారెడ్డి గూడెం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన 13మంది ఉపాధ్యాయులకు ఘనసత్కారం చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోనల్ ఆఫీసర్ గంట ఉపేందర్‌రెడ్డి, ఎంపీడీవో సురేష్‌కుమార్, షీల్డ్ శాలువ దాత కిరణ్‌కుమార్‌రెడ్డి, కార్యక్రమంలో పాల్గొని సభనుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**-అవార్డు తిరస్కరించిన ఇన్‌చార్జి హెచ్‌ఎం..:** ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును తిరస్కరించిన సింగరాజుపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన జి.కళావతి (ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్) తిరస్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అవార్డులు ఏకపక్ష నిర్ణయం అని, ప్రభుత్వం టీచర్లపై కపట ప్రేమ చూపుతుందని నిరసనగా తిరస్కరించినట్లు తెలిపారు.

## ముదిరాజ్‌లకు నియోజకవర్గ సీటుకేటాయించాలని నిరాహారదీక్ష

జనగామ టౌన్ , సెప్టెంబరు 22 ప్రభాతవార్త :



జనగామ నియోజకవర్గ సీటును ముదిరాజ్‌లకు కేటాయించాలని జనగామ జిల్లా ముదిరాజ్ యువజనసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సురేష్ ఆధ్వర్యంలో శుక్రవారం జనగామ చౌరస్తాలో నిరాహారదీక్ష చేపట్టగా వారికి కోటశంకర్ ముదిరాజ్, కీర్తి వీరేందర్, పిట్టలకుమార్, డాక్టర్ కల్నల్‌భిక్షపతి, గౌరబోయిన సమ్మయ్య, తుపాకుల రాములు, పిట్టల సత్యం పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈసందర్భంగా పిట్టల సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర సీఎం కేసీఆర్ జనగామ నియోజకవర్గంలో 50వేల ఓట్లు ఉన్న ముదిరాజ్‌లకు జనగామ నియోజకవర్గ సీటును కేటాయించాలని విజ్ఞప్తిచేశారు. అంతేగాకుండా కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ముదిరాజ్ తల్లిపాలు తాగి పెరిగానని, హరీష్‌రావు పాండవులు ఎటువైపు ఉంటే అటు విజయం సాధ్యమవుతుందని అన్నారని, బీఆర్‌ఎస్‌పార్టీ జనగామ నియోజకవర్గ సీటును ముదిరాజ్‌లకు కేటాయించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో చెవ్వ కృష్ణ, నిమ్మల మధు, జీడి శివాజీ, దుర్గం శివకుమార్, నాగుల రమేష్, ఇట్టబోయిన కళ్యాణ, నారదాసు సాయి తదితరులు పాల్గొన్నారు.

## తండాబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

దేవరుప్పుల, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :



మంత్రి దయాకర్‌రావు ఆదేశాల మేరకు ఈనెల 23వ తేదీన జరగాల్సిన తండాబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని దేవునిగుట్ట గ్రామపంచాయతీలో సమావేశం ఏర్పాటు చేసి రేపట్టి తండాబాట కార్యక్రమాన్ని తండావాసులు గ్రామ ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు పల్లాసుందర్ రాంరెడినడ, మాజీ ఎంపీపీ కొల్లూరిసోమయ్య, మాజీ మండలపార్టీ అధ్యక్షులు బస్వ మల్లేశం, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధికార ప్రతినిధి గ్రామ ఇన్‌చార్జి సుడిగెల హనుమంతు, మండల యూత్ అధ్యక్షుడు బానోతు నవీన్‌నాయక్, మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు ధరావత్ గణేష్‌నాయక్, గ్రామసర్పంచ్ బాలునాయక్, గ్రామ ఎంపీటీసీ యాకూబ్‌నాయక్, శ్రీరాములు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరునికి కుంకుమార్చన

బచ్చన్నపేట, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :



బచ్చున్నపేట మండలంకేంద్రంలోని రెడ్డిస్ట్రీట్‌లో వినాయకుని మండపం దగ్గర మహిళలు కుంకుమార్చన చేశారు. ఆయురారోగానయలతో పాడిపంటలతో అందరు చల్లగా ఉండాలని విఘ్నేశ్వరుని కోరుకున్నారు. కార్యక్రమంలో పాతూరి మంజుల, పడిగెల రోషిని, పడిగెల మేఘమాల, పాతూరి లలిత, పడిగెల ప్రసన్న, పాతూరి కవిత, శ్వేతారెడ్డి, పాతూరి మాధురిరెడ్డి, శ్రీజరెడ్డి,నర్ర విజయ, రమ్యరెడ్డి, కీర్తిరెడ్డి పాల్గొన్నారు.

## మహాధర్నాకు తరలిన గీతకార్మికులు

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :



గీతకార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరపార్కులో జరిగిన మహాధర్నాకు మండల అధ్యక్షుడు మాచర్ల రఘు రాములు ఆధ్వర్యంలో తానేదార్‌పల్లి గ్రామానికిచెందిన గీత కార్మికులు తరలివెళ్లారు. ఈసందర్భంగా రఘురాములు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి.రమణ, రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపితో కలిసి గీత కార్మికుల సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి కృషిచేయాలని కోరారు.

## క్షణికావేశంలో వివాహిత ఆత్మహత్య

జఫర్‌గడ్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త : హిమ్మత్‌నగర్ గ్రామానికిచెందిన అనుముల శ్రీదేవి(34) క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకుందని ఏఎస్‌ఐ వెంకటేశ్ తెలిపారు. వివరాల ప్రకారం మండలకేంద్రానికి చెందిన రాపర్తి ప్రభాకర్ కుమార్తె శ్రీదేవి హిమ్మత్‌నగర్ గ్రామానికి చెందిన అనుముల మహేష్‌ను 12ఏళ్లక్రితం ప్రేమించి వివాహం చేసుకుందని, ఈనెల 20వ తేదీన రాత్రి వండిన కూరవిషయంలో భార్యభర్తల మధ్య గొడవ రావడంతో క్షణికావేశంలో ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా గమనించిన ఆమె కుమారుడు తండ్రి మహేష్‌కు తెలుపడంతో వెంటనే వర్ధన్నపేటలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించగా శుక్రవారం ఉదయం చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు. కాగా, శ్రీదేవి తండ్రి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ తెలిపారు. మృతురాలుకు కుమార్తె, కుమారుడు ఉన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- సమిష్టిగా కృషిచేయాలి
- మణుగూరు బీఆర్ఎస్ బూత్‌సమన్వయకర్తల సమావేశంలో ప్రభుత్వవిప్ రేగా



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్22 ః** ప్రతిఒక్కరు బీఆర్ఎస్‌పార్టీ విజయానికి సమిష్టిగా కృషిచేయాలని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా ఇల్లందు గెస్ట్‌హౌస్ నందు మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ బూత్ సమయన్వయకర్త ప్రత్యేక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మునుపెన్నడూ లేనివిధంగా సీఎం కేసీఆర్ ఎన్నోరకాల అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారని, తొమ్మిదిన్నర ఏళ్లేగా ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికలలో బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్రంలో హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. ప్రతిఒక్క కార్యకర్త విస్తృతంగా గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రతిఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కరపత్రాలు అందజేయాలన్నారు. అందరూ సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో గెలుపేలక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, వట్టం రాంబాబు, యాదగిరిగౌడ్, యూసఫ్‌షరీఫ్, నూకారపు రమేష్, ఎడ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## మహిళాభివృద్ధికి సిఎం కేసిఆర్ అనేక సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే వనమా

**పాల్వంచ, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**

మహిళల అభివృద్ధికై అనేక సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు దక్కిందని, కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం పాల్వంచలో కిన్నెర మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో రైతులకు సుమారు రైతులకు సుమారు రూ.10 లక్షల వ్యయంతో వ్యవసాయ పరికరాలను అద్దెకు ఇచ్చే కేంద్రం పథకాన్ని వనమా ప్రారంభించారు. ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ మహిళలకు వడ్డీ లేని రుణాలు, బ్యాంకు రుణాలు, వ్యవసాయ పరికరాలు, వైద్య ఆరోగ్యం , పోషణ, అభియాన్, మండల సమాఖ్యల ద్వారా సమాజిక పెట్టుబడి నిధి, స్త్రీనిధి, సబ్సిడిపై అనేక యూనిట్లు వంటి పథకాలు చేపట్టారన్నారు. మహిళలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని రాబోయే ఎన్నికల్లో కెసిఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని వనమా కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు ప్రాజెక్టు మేనేజర్ ఎన్.రాంబాబు అద్యక్షతన వహించగా వనమా రాఘవేంద్రరావు, డిసిఎంఎస్ వైస్ చైరనమన్ కొత్వాల శ్రీనివాసరావు,వ జడ్పిటిసి బరపాటి వాసుదేవరావు, తహసీల్దార్ నాగరాజు, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డిపిఎం రమాకాంత, సునందన్, ఎపిజివిబి మేనేజర్ దిలిప్ శుక్లా, మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎస్.కుమారి, బిఆర్ఎస్ మండలాధ్యక్షులు మల్లెల శ్రీరామమూర్తి, కొత్వాల సత్యనారాయణ, రమణమూర్తి, నాయుడు, కాల్వ ప్రకాశరావు, దాసరి నాగేశ్వరరావు, సిసి మురళీ, శ్రీను, రవి, పద్మ, అకౌంటెంట్ నాగరత్నం, విఒఒలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సంఘాలు మెరుగుపడేందుకు ఉత్సవాలు దోహదం

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎక్‌కె.సాబీర్‌పాషా

**కొత్తగూడెంటౌన్, సెప్టెంబర్22 ప్రభాతవార్త**

పండుగలు, ఉత్సవాలు ప్రజాసంబంధాలు మెరుగు పడేందుకు దోహద పడతాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా అన్నారు. ఉత్సవకమిటీ ఆహ్వానం మేరకు పట్టణంలోని 28వ వార్డు నెహ్రూ బస్తి, రైల్వే లైన్ ఏరియాలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదానం ప్రారంభించారు. గణేష్ ఉ త్సవాలు, దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఏర్పాటు వల్ల ఆ ప్రాంత ప్రజల మధ్య సంబంధాలు మెరుగు పడతాయన్నారు. సంస్కృతి సంప్రదాయాలు మరిచిపోకుండా నేటి యువత ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నాయకులు దాసరి శ్రీనివాస్, రాధరపులింగేష్, యశ్వంత్, స్టాలిన్, వేణు గోపాలచారి, అంటోని పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలపై ఉండాలి



- మణుగూరు ఏరియా నర్స్‌కాలనీలో గణేషునికి ప్రభుత్వవిప్ రేగా ప్రత్యేక పూజలు



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్22 ః** ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు శుక్రవారం మణుగూరు ఏరియా నర్స్‌కాలనీలో వినాయక నవరాత్రుల్లో భాగంగా ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో శ్రీవిఘ్నేశ్వరున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శ్రీవిఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ నాయకులు ముత్యం బాబు, అడపా అప్పారావు, కీసర శ్రీనివాసరెడ్డి, వట్టం రాంబాబు, అక్కిరెడ్డి సంజీవరెడ్డి, టీబీజీకేఎస్ నాయకులు, ఉత్సవకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం గడ్డపై నీలిజెండా ఎగురవేస్తాం

అగ్రవర్ణాల పెత్తనానికి ఓటుద్వారా బుద్ధి చెప్పాలి

బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్

**ఖమ్మం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**



రానున్న ఎన్నికల్లో ఖమ్మం గడ్డంమీద నీలిజెండాను ఎగురవేసి తీరుతామని బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ స్పష్టం చేశారు. అంబేద్కర్ భవనంలో జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేందర్ సాహు అధ్యక్షతన జరిగిన జిల్లా సమీక్షా సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో కామేష్ మాట్లాడుతూ 90 శాతానికి పైగా ఉన్న బిసి, దళిత, గిరిజన, మైనార్టీ బహుజన వర్గాలను కాదని, ఖమ్మం నియోజకవర్గంలో 2004 నుంచి అగ్రవర్ణాల పెత్తనం సాగుతుందని అన్నారు. అగ్రవర్ణాల వారే ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నారని, ఈ సాంప్రదాయాన్ని చరమగీతం పాడే సమయం ఆసన్నమైందన్నారు. బహుజనులు కేవలం జెండాలు మోసేందుకే ఉన్నారని, అగ్రవర్ణ ఆదిపత్యం పార్టీల అహంభావమని దాన్ని ఖమ్మం గెలుపుతో చెరిపేయాలన్నారు. బిఎస్పీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్‌ను ప్రకటించాక ప్రజల ఆలోచనా విధానం మారిందన్నారు. తెలంగాణలో అగ్ర వర్ణాల ఆధిపత్యాన్ని ఇక మీదట కొనసాగాన్వీమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ మేకతోటి పుల్లయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రమోహన్, కోశాధికారి సుభాని, జిల్లా మహిళా కన్వీనర్ బానోతు రజిని, జిల్లా కార్యదర్శులు శీలం వెంకటేశ్వరరావు, బానోతు రాంబాబు పాల్గొన్నారు.

# క్రీడలతో నూతనోత్సాహం

- మణుగూరు ఏరియా డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ క్రీడాపోటీల్లో ఎస్వోటూ జీఎం కృష్ణయ్య




**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్22 ః** క్రీడలు నూతనోత్సాహాన్ని కల్గిస్తాయని సింగరేణి సంస్థ యాజమాన్యం క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తుందని మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం వీసం కృష్ణయ్య అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియంలో డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడాపోటీలను ప్రారంభించి మాట్లాడారు. సింగరేణి ఉద్యోగక్రీడాకారులు కంపెనీస్థాయిలో కాకున్నా కోలిండియాస్థాయిలో ప్రతిభను చూపి సింగరేణి సంస్థకు గుర్తింపు తేవాలన్నారు. ప్రతిఒక్కరు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, యూనియన్ల నాయకులు వి.ప్రభాకర్‌రావు, ఎం.ఈశ్వర్, నరేష్, ప్రసాద్, జాన్, కిషన్, ఏరియా అధికారులు వీరభద్రుడు, ఎండీ.మదార్‌సాహెబ్, జాన్‌వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ కులాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



తొర్రూరు రూరల్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త
రాష్ట్రంలో సిఎం కేసీఆర్ అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయమే పనిచేస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ శశాంకతో కలిసి శంకుస్థాపనలు చేశారు. అనంతరం వెలికట్టే శివారులో ఏర్పాటు చేసిన సభలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ.. తొర్రూరులో బుడుగ జంగాలకు ఎకరం స్థలంలో సంక్షేమ భవన్, రెండు కోట్లతో ఆధునిక దోబీఘాట్‌లకు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. సిఎం కేసీఆర్ అన్ని కులాలకు, వర్గాలను సమానంగా చూస్తున్నారన్నారు. అడుగంటిపోయిన కులవృత్తులకు సిఎం పునర్జీవం పోశారని అన్నారు. నా 40ఏళ్ల రాజకీయ జీవితంలో ఇంత గొప్పగా పనిచేసిన సిఎంను చూడలేదన్నారు. బుడిగజంగాలు మాట ఇస్తే తప్పరని మాట మీద నిలబడే మంచి మనసులని వారికి ఏదో ఒకటి చేయాలని అనుకునే వాడినని ఈరోజు నాకు అవకాశం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పిఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, కాకిరాల హరిప్రసాద్, రామ సహాయం కిషోర్‌రెడ్డి, పసుమర్తి సీతారాములు, సురేందర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శక్తియువజన సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదానం

గోవిందరావుపేట ప్రభాతవార్త:
మండలంలోని నిరాపూర్ గ్రామంలో శుక్రవారం నాడు శక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఐదవరోజు రాంపూర్ గ్రామంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడారం పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు దాతగా వెయ్యి మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. శక్తి యువజన సంఘం సభ్యుడు ముప్పా భాను ప్రసాద్ మాట్లాడుతూ, గత పంతొమ్మిది సంవత్సరాల నుండి గణపతి నవరాత్రుల ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, భక్తులకు ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని, అ న్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పదోవార్డు మెంబర్ ముప్వ రామారావు మాట్లాడుతూ, శక్తి యువజన సంఘం పంతొమ్మిది సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా గణపతి నవరాత్రుల ఉత్సవాలు ఏర్పాటు చేయడం, చాలా చెప్పుకోదగ్గ విషయమని, శక్తి యువజన సంఘానికి వారు అభినందనలు తెలిపారు. ముందు ముందుగా కూడా ఇదే విధంగా గణపతి నవరాత్రుల ఉత్సవాలు జరపాలని ఆయన శక్తి యువజన సంఘం సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్, జ్యోతి, తీగల సందీప్‌రెడ్డి, సాబాదిజితేందర్ రెడ్డి, కుంటా సురేష్, ధూపాటి నాగేష్, సంతోష్, పాపన చంద్రారెడ్డి, ముప్వా సాయి ప్రసన్న, కడారి రమేష్, ముప్వ ప్రభావతి, సామ సమ్మక్క, శక్తి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి సెల్ ఫోన్ అప్పగింత

రాయపర్తి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన దురిశెట్టి సంపత్ గత నెలలో వరంగల్ మార్కెట్‌లో తన మొబైల్ ఫోన్ పోగొట్టుకోగా ఎస్ఐ దేశిని విజయ్ కుమార్ బాధితునికి శుక్రవారం సెల్ ఫోన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోన్ పోగొట్టుకున్న,చోరికి గురైన పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ ఇవ్వాలని అన్నారు. సీఈఐఆర్ పద్ధతి ద్వారా అట్టి మొబైల్ ఫోన్‌ను కనిపెట్టి రికవరీ చేయడం జరుగుతువందని అన్నారు.

## గౌడ పొదుపు సంఘం అధ్యక్షుడిగా సత్యంగౌడ్

చెన్నారావుపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త
మండలంలోని ముద్దుల గ్రామంలో గౌడ పొదుపు సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బైరగోని సత్యంగౌడ్, ఉపాధ్యక్షునిగా మండ కార్తీక్ గౌడ్, కార్యదర్శిగా జూలూరి వెంకటేశ్వర్లు గౌడ్ ఎన్నికయ్యారు. అలాగే పాలకవర్గ సభ్యులుగా మర్త సతీష్ గౌడ్, బైరగోని ప్రసాద్ గౌడ్, ఎలికట్టి సాయిబాబా గౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో చీకటి ఒదయ్య గౌడ్, పాలకుర్తి రవి గౌడ్, చీకటి మల్లయ్య గౌడ్, చీకటి ప్రభాకర్ గౌడ్, మారగోని చంద్రమౌళి గౌడ్, చీకటి శేఖర్ గౌడ్, చీకటి కుమారస్వామి గౌడ్, చీకటి రఘుపతి గౌడ్, పాలకుర్తి రాజ్ కుమార్ గౌడ్, బైరగోని రాజ్‌కుమార్ గౌడ్ మరియు కుల సంఘా సభ్యులందరూ పాల్గొన్నారు.

## చట్టసభలలో ఓబిసి రిజర్వేషన్లపై ప్రధానికి లేఖ

హన్మకొండ,ప్రభాతవార్త
చట్టసభలలో ఓబిసి రిజర్వేషన్లు కల్పించాలని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. పది శాతం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించిన బలమైన ప్రధానమంత్రి నరేంద్రమోడీ చట్టసభలలో ఓబిసిలకు రిజర్వేషన్లు కల్పించలేరా అని ప్రశ్నించారు. చట్టసభల్లో ఓబిసిలకు రిజర్వేషన్లు కల్పించడానికి దేశంలోని అన్ని పార్టీలు అనుకూలంగా ఉన్నాయి కాబట్టి చట్టసభల్లో ఓబిసిలకు రిజర్వేషన్లుకల్పించే బాధ్యత మోడీ తీసుకోవడం శోచనీయం అని అభిప్రాయపడ్డారు. చట్టసభల్లో ఓబిసిలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా రాజకీయాలలో అధికారంలో పాలనలోమెజార్టీ ప్రజలకు భాగస్వామ్యం దక్కి సామాజిక న్యాయం కల్పించబడుతుందని భిప్రాయపడ్డారు. చట్టసభల్లో ఓబిసిలకు రిజర్వేషన్లు కల్పనకి మోడీ చొరవ తీసుకోవాలనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. డాక్టర్లు రాంబాబు, నరేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సోమన్నఆలయానికి కొబ్బరిచిప్పల పోగు వేలంద్వారా రూ.4.5lలక్షల ఆదాయం

పాలకుర్తి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :
శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో 2023-24సంవత్సరం కొబ్బరిచిప్పలు పోగు చేసుకొను హక్కు బహిరంగ వేలంపాట ద్వారా రూ.4.51లక్షల ఆదాయం దేవాలయానికి వచ్చినట్లు ఆలయ ఈవో బి.లక్ష్మీ ప్రసన్న తెలిపారు. శుక్రవారం దేవస్థానం కళ్యాణ మండపంలో తలనీలాలు పోగేసుకొను హక్కు, కొబ్బరికాయలు పూజా ద్రవ్యములు అమ్ముకునే హక్కు బహిరంగ వేలం పాట నిర్వహించారు. పాలకుర్తి మండలకేంద్రంకు చెందిన ఆకుల నాగరాజు రూ.4.51లక్షల హెచ్చుపాట పాడి కొబ్బరిచిప్పలు పోగు చేసుకొను హక్కు దక్కించుకున్నారు. గత ఏడాది కొబ్బరిచిప్పల పోగు ద్వారా రూ.2.03లక్షల ఆదాయం రాగా, ఈ ఏడాది అదనంగా రూ.2.48లక్షల ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు. కొబ్బరికాయలు, పూజాద్రవ్యములు అమ్ముకొను హక్కుకు నిర్వహించిన బహిరంగ వేలం పాటలో సరైన పాట రాకపోవడంతో తలనీలాలు పోగు చేసుకొను హక్కుకు ఎవరు షెడ్యూల్ కొనుగోలు చేయకపోవడంతో వాయిదా వేసినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ మహేంద్రకుమార్, సర్పంచ్ వి.యాకాంతరావు, ధర్మకర్తలు, అర్చకులు, పాటదారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పాలకుర్తి వార్త

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు

పాలకుర్తి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :



మండలంలోని ఎల్లరాయిని తొర్రూరు గ్రామ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎండి.బషీర్, బొల్లురాములు, గోపన బోయిన అంజయ్య, ఎండి.ఖాశీం, పులిహనుమయ్య, ఎండి.ఇమామ్, పగిడిపాల నర్సయ్య, పగిడిపాల యాకయ్య, చొప్ప అంజయ్య, చొప్ప రమేష్ శుక్రవారం మంత్రి స్వగ్రామం వరంగల్‌జిల్లా పర్వతగిరిలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపట్ల ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి భారీగా బీఆర్ఎస్‌లోకి చేరికలు జరుగుతున్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం దక్కుతుందన్నారు. ఈసందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ మంత్రి దయాకర్‌రావు నాయకత్వంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తాము బీఆర్ఎస్‌లో చేరామన్నారు. వచ్చే ఎన్నికల్లో మంత్రి విజయంకోసం పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

రఘునాథపల్లి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :




పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకుని ప్రతీ ఒక్కరు సేవాదృక్పథాన్ని అలవర్చుకోవాలని లయన్స్‌క్లబ్ మండల అధ్యక్షులు పండి శంకర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రానికిచెందిన ప్రముఖ వ్యాపార వేత్త లయన్స్‌క్లబ్ మాజీ అధ్యక్షులు కూరెల్లి ఉపేందర్ మనుమరాల్లు శ్రీవర్షిణి, అశ్వితల జన్మదిన వేడుకల సందర్భంగా శుక్రవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి స్వీట్లు పంపిణీచేశారు. ఈసందర్భంగా మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పేషెంట్ల సౌకర్యార్థం నీటిశుద్ధి యంత్రంను ఉచితంగా అందచేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో శంకర్‌రెడ్డి మాట్లాడుతూ ఉపేందర్‌గుప్తా లయన్స్‌క్లబ్ అధ్యక్షులుగా ఉన్న సమయంలో క్లబ్ సహకారంతోనే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని, అందులో భాగంగా నేడు తన మనవరాళ్ల పుట్టినరోజుకు గుర్తుగా నీటిశుద్ధి యంత్రం అందించడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో క్లబ్ నాయకులు శ్యాంశెట్టి శంకరయ్య, లక్ష్మణ్, కూరెల్లి వేదకుమార్, రాజు, కుమార్, శ్రీనివాస్, క్రిష్ణ, మణిరాజ్, కర్ణాకర్, నవీన్‌కుమార్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో హెల్త్‌క్యాంపులు

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్22 :
మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో హెల్త్‌క్యాంపులు నిర్వహించారు. కట్టుమల్లారం, గనెబోయినగుంపు, ముత్యాలమ్మనగర్ తదితర గ్రామాలలో ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం డాక్టర్ శివకుమార్ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. డాక్టర్ అనూష, రాంప్రసాద్, వెంకటలక్ష్మి, రవి, తదితరులు పాల్గొన్నారు.




# సింగరేణిలో ఉద్యోగం రావటం అదృష్టంగా భావించాలి

కోల్‌బెల్ట్, సెప్టెంబర్22, ప్రభాతవార్త

దేశంలోనే ఏకైక భారీ పరిశ్రమ సింగరేణిలో ఉద్యోగం రావటం అదృష్టంగా భావించి క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక జీఎం కార్యాలయంలో సింగరేణిలో నూతనంగా చేరిన 17 మందికి నూతన ఉద్యోగ నియామక ఉత్తర్వులు ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేయటం జరిగింది. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ అంకిత భావంతో సంస్థలో కొత్తగా చేరిన ఉద్యోగులు పనిచేయాలని, సంస్థలో యువశక్తి పెరుగుతుందని, సంస్థ నిభందనలకు అనుగుణంగా రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకతలకు కృషి చేయాలని సూచించారు. సంస్థలో చేరిన మొదటి రోజే ఒక నిర్దేశితమైన లక్ష్య సాధనకై పట్టుదలతో కృషి చేయాలని కష్టపడి పనిచేస్తేనే సుఖపడతారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలో ఉద్యోగం పొందటం అదృష్టంగా భావించి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ కుటుంబ సభ్యులతో కలిసి మెలిసి విధులకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం బండి వెంకటయ్య, ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం, డీజీఎం కుమారస్వామి, పర్సనల్ మేనేజర్ క్రాంతికుమార్, శ్యాంప్రసాద్, యూనియన్ నాయకులు బడితెల సమ్మయ్య, కొరిమి రాజ్‌కుమార్, జోగ బుచ్చయ్య, కంపేటి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## వీరగాథ 3.0ను విజయవంతం చేయాలి

భూపాలపల్లి, సెప్టెంబర్22, ప్రభాతవార్త

కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ, విద్యాశాఖ ఆధ్వర్యంలో అన్ని యాజమాన్య పాఠశాల విద్యార్థులకు వీరగాథ 3.0 పేరిట ప్రత్యేక పోటీలను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎన్ రాంకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలను 3 నుండి 5, 6 నుండి 8, 9 నుండి 10, 11 నుండి 12 వరకు తరగతులుగా విభజించటం జరిగిందని, పద్యాలు, చిత్రలేఖనం, వ్యాసరచన, మల్టీమీడియా, స్వాతంత్ర్య సమరయోధులు, దేశ రక్షణలో భాగస్వాములైన వారి త్యాగాల జీవిత చరిత్ర తదితర అంశాలపై పోటీలు నిర్వహిస్తామన్నారు. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రదర్శన చూపిన 100 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 10 వేల చొప్పున నగదు బహుమతి అందజేస్తామని తెలిపారు. పూర్తి వివరాలకు జిల్లా సైన్స్ అధికారి 8555045517 సంప్రదించాలని కోరారు.

## దళితబంధుతో ఆయా కుటుంబాల అభివృద్ధి

భూపాలపల్లి, సెప్టెంబర్22, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ ప్రత్యేక పథకాలను అమలు చేస్తుందని ఎంహెచ్‌పిఎస్ సింగరేణి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కార్మిక రత్న అవార్డు గ్రహీత గడిపె చక్రపాణి, వర్కింగ్ ప్రసిడెంట్ బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా దళిత బంధు వంటి పథకాలను అమలు చేయటం ద్వారా ఆయా కుటుంబాల్లో వెలుగులు నింపుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్‌గా బక్కి వెంకటయ్యను నియమించటం పట్ల సీఎం కేసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## గౌడ సంఘం అధ్యక్షునిగా మాడగాని శంకర్

రేగొండ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

రేగొండ మండల గౌడ కుల సంఘం అధ్యక్షునిగా మాడగాని శంకర్ గౌడ్ రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఎల్లమ్మ ఆలయంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు, ఎల్లమ్మ ఆలయ ఛైర్మన్ మోడెం ఉమేష్ గౌడ్ ఆధ్వర్యంలో గౌడ కులస్తులు సమావేశం అయ్యారు. ఈసమావేశంలో గౌడ కులసంఘం కమిటీ ఎన్నికలను నిర్వహించారు. అధ్యక్షునిగా మాడగాని శంకర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని మోడెం ఉమేష్ గౌడ్ తెలిపారు. ఈకార్యక్రమంలో గౌడ కుల సంఘం నాయకులు గండి శంకర్, పోడేటి సుదర్శన్, మాడగాని రామ్‌చందర్, తడక సతీష్, పోడేటి రవి, కొండి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఇరుకు రహదారిలో ఫ్లెక్సీలా

పరకాల, సెప్టెంబర్22, ప్రభాతవార్త

పరకాల బస్‌స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద రహదారి ఇరుకుగా ఉంటుంది. ఆ కేంద్రాన్నే ఫ్లెక్సీల ఏర్పాటుకు పలు పార్టీలు తహతహలాడుతుంటాయి. అసలే అది టరి ్నంగ్‌పాయింట్. వాహనదారులు ఏమరు పాటుగా ఉంటే ఉంటే రోడ్డు ప్రమాదం అని వార్యమవుతుంది. ఆ ఇరుకు రహదారిలోనే పరకాల పురపాలక సంఘం ఏడాపెడా అనుమతి ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నది. ఏదైనా ఫ్లెక్సీ పెడితే దానికి నిర్ణీత గడువు ఉంటుంది. ఆయన ఫ్లెక్సీలు రోజుల తరబడి అలాగే ఉండిపోతున్నా పురపాలకులకుపట్టదు. అందులో అధికార పార్టీకి చెందిన ఫ్లెక్సీలయితే రోజుల తరబడి అలాగే ఉండిపోతాయి. ఆ ఫ్లెక్సీలన్ని అక్కడ ఉన్న దర్గా ప్రహరి గోడ చుట్టూరా వెలసిల్లడం గమనార్హం. దర్గా పవిత్రకు భంగం కలిగించే విధంగా ఫ్లెక్సీలు అమర్చడాని ్న అడ్డుకోవాలి ్న పురపాలక సంఘం యదేచ్ఛగా అనుమతులు ఇస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు. ఆ ఫ్లెక్సీల వల్ల ఆ ప్రాంతంలో బతుకు బండి కొనసాగించే చిరు వ్యాపారుల పొట్ట మీద కొడుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ బడితేఅక్కడ ఫ్లెక్సీలు పెట్టకోవడానికి పురపాలక సంఘం అనుమతి ఇవ్వాలని ముఖ్యంగా బస్టాండ్ చౌరస్తాలో ఇరుకు దర్గా పరిసరాల్లో ఫ్లెక్సీల ఏర్పాటును నిషేధించాలని పలువురు కోరుతున్నారు. ఇంకొకసారి అక్కడ ఫ్లెక్సీలు పెట్టనీయకుండా పురపాలక సంఘం చూడాలని ఆ ప్రాంత వాసులు డిమాండ్ చేస్తున్నారు.

## కలెక్టరేట్ ముందు ధర్నా, నిరసన

భూపాలపల్లిరూరల్, సెప్టెంబర్22, ప్రభాతవార్త



ఎస్సీ వర్గీకరణ విషయంలో నమ్మక ద్రోహం చేస్తున్న రాజకీయంగా బొందపెడుతామని ఎంఆర్‌పిఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బట్టు విజయ్‌కుమార్ అన్నారు. భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం నమ్మక ద్రోహానికి మారుపేరుగా మారిందని, పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టకుండా జాప్యం చేస్తుందని ఆరోపించారు. కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లును మాత్రం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టగా అదే విధంగా ఎస్సీ రిజర్వేషన్ బిల్లును ఎందుకు ప్రవేశపెట్టలేదని ప్రశ్నించారు. పార్లమెంట్ లో బిల్లును ప్రవేశపెట్టకుండా ఏ విధంగా కిషన్‌రెడ్డి తెలంగాణలో పర్యటిస్తారో చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రమేష్, ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్, నియోజక వర్గ ఇంచార్జీ అంతడుపుల సురేష్, ఇంచార్జీ గాజుల బిక్షపతి, మెలుగూరి మొగిలయ్య, కల్లెపల్లి కుమార్, సిలివేరి పవన్, బొక్క రవిశంకర్, పోశాల విఘ్నేష్, మంద కిరణ్, ఎర్ర బద్రయ్య, దుప్పటి క్రిష్ణ, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు. .

## ఉపయోగంలేని వస్తువులతో నూతన ఆవిష్కరణలు చేయాలి

### -మున్సిపల్ ఛైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి

మహబూబాబాద్, సెప్టెంబర్22, ప్రభాతవార్త

ఉపయోగంలోని వస్తువులతో నూతన ఆవిష్కరణలు చేయాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ ప్రసన్నరాణితో కలిసి వేస్ట్ టు వండర్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇండియన్ స్వచ్ఛత లీగ్ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 20నుండి అక్టోబర్2 వరకు నిర్వహించే స్వచ్ఛత హై సేవా కార్యక్రమంలో యువత పాల్గొనాలని సూచించారు. ఇంట్లో పనికిరాని వస్తువులు టైర్లు, ప్లాస్టిక్ బాటిళ్లు, గాజు బాటిల్స్ వంటి వాటితో నూతన ఆవిష్కరణలు చేసి ఈ నెల 27లోగా మహబూబాబాద్ మున్సిపాలిటిలో కార్యాలయంలో సమర్పించాలన్నారు. అందులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ఈ నెల 30న ప్రశంసా పత్రాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు 8790155423నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ ఉపేందర్, వార్డు కౌన్సిలర్ హరిసింగ్, టిపివో నవీన్, శానిటరి ఇన్‌స్పెక్టర్ శ్రీహరి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ క్రాంతి, మార్నేని కిరణ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జంక్షన్‌ల పనులు జామ్

### సుందరీకరణ...మినీ ట్యాంక్‌బండ్‌కు గ్రహణం

### ఇదీ పరకాల ప్రగతి

పరకాల, సెప్టెంబర్22, ప్రభాతవార్త

పరకాల పురపాలక సంఘం పరిధిలో సుందరీకరణ పేర చేపట్టిన నాలుగు జంక్షన్ పనులకు ఆరంభశూరత్వ గ్రహణం పట్టిందని పలువురు ఆరోపిస్తున్నారు. సుందరీకరణలో భాగంగా చేపట్టిన దామెర చెరువు మినీ ట్యాంక్‌బండ్ పనులు ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి. జలవిహారం కోసం ఏర్పాటు చేసిన బోటు కూడా వ్యర్థంగా మిగిలిపోయింది. ఇదిలా ఉండగా పురపాలక పరిధిలోని అంబేద్కర్ సెంటర్, పరకాల బస్‌స్టేషన్ సెంటర్, మొగుళ్లపల్లి క్రాస్‌రోడ్డు, రాజపేట, వెల్లంపల్లి రహదారుల్లో జంక్షన్‌లనిర్మాణానికి నిధులు కూడా మంజూరైనాయి. మూడు జంక్షన్‌లలో మాత్రం విగ్రహాల ఏర్పాటు జరిగింది. ఈ ప్రాంతాల్లో జంక్షన్‌కు సంబందించిన నిర్మాణ పనులు మాత్రం ఇప్పటి వరకు చేపట్టకపోవడం గమనార్హం. ప్రధాన సెంటర్ అయినా బస్‌స్టేషన్ చౌరస్తా వద్ద మాత్రం నేటికీ ఎలాంటి పనులు చేపట్టకపోవడం గమనార్హం. ఒకటికీ నాలుగు సార్లు సంబంధిత సిబ్బంది కొలతలు తీసుకుని పోవడం తప్ప పనులకు శ్రీకారం చుట్ట ంది లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. బస్‌స్టేషన్ కూడలి వద్ద జంక్షన్ నిర్మాణం జరిగినట్లయితే పరకాల సొగసు చూడతరమా అన్న చందంగా ఉంటుందని పలువురు బెబుతున్నారు. పరకాలలో నాలుగు జంక్షన్‌ల నిర్మాణానికి నిధులు విడుదలైన పనులు చేపట్టకపోవడంలో చిత్తశుద్ధి కానరావడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఈ సమయంలో రూ.17కోట్ల నిధులు మంజూరైనాయి. అందులో రూ.11.20కోట్లు లోతట్టు ప్రాంతాల అభివృద్ధికి, కోటి రూపాయలు విలీన గ్రామాల అభివృద్ధికి రూ.1.80కోట్లతో పరకాల నుండి దమ్మన్నపేట చలివాగు వరకు రోడ్డు నిరా ్మణానికిరూ.3కోట్లుతో నాలుగు జంక్షన్‌ల నిరా ్మణం కోసం నిధులు కేటాయించడం గమనార్హం.

## తిమ్మరాయిడ్ పహాడ్ సర్పంచ్ భర్తకు పరామర్శ

చెన్నారావుపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని తిమ్మరాయిడ్ పహాడ్ గ్రామ సర్పంచ్ కొండవీటి పావని భర్త కొండవీటి ప్రదీప్ కుమార్‌ను బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం పరామర్శించారు. ప్రదీప్ కుమార్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల యువ నాయకుడు కంది కృష్ణ చైతన్య గ్రామానికి చేరుకొని ప్రదీప్ కుమార్‌ను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. పరామర్శించిన వారిలో దారావత్ రమేష్, గుగులోతు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛహీ సేవాపై గ్రామీణ ప్రజల్లో అవగాహన

కురవి, సెప్టెంబర్22, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని ప్రజలకు స్వచ్ఛహీ సేవా కార్యక్రమం ద్వారా ప్రజలకు గ్రామపంచాయతీ కార్యదర్శి దివాకర్ శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు గృహపరిసరాలలో చెత్తాచెదారం లేకుండా శుభ్రంగా ఉంచి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. స్వచ్ఛహీ సేవా కార్యక్రమం ద్వారా సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 2వరకు ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

# గౌడ కులస్థులకు సేఫ్టి మోకులు అందించాలి



పెద్దవంగర, సెప్టెంబర్22, ప్రభాతవార్త
గౌడకులస్థులకు ప్రమాధం సంబవించకుండా సేఫ్టి మోకులను అందజేయాలని కల్లుగీత కార్మికసంఘం మండల అధ్యక్షుడు అనపురం రవి డిమాండ్ చేశారు. శుక్రవారం హైద్రాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద జరిగే బహిరంగ సభకు భారీగా గౌడన్నలు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గౌడ సోదరులు తాళ్లు ఎక్కే సమయంలో ప్రమాదవశాత్తు జారి అనేకమంది చనిపోవడం, మరికొంతమందిరికి కాళ్లు, చేతులు విరుగడం వంటి ప్రమాధాలు సంభవిస్తున్నాయనా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గౌడకులస్థులకు సేఫ్టిమోకులతో పాటు ద్విచక్ర వాహానాలు అందించాలని అదేవిధంగా గౌడబంధు ప్రకటించి గౌడలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మద్దెల గురువయ్య, కొయ్యెడి యాకయ్య, వెంకన్న, హరీష్, అంజయ్య, వెంకట సోములు, నారాయణ, శేషగిరి, రాచకొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

నెల్లికుదురు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



ఈ నెల 25న తొర్రూరు రామ ఉపేందర్ గార్డేన్‌లో నిర్వహించే జాబ్‌మేళాకు నిరుద్యోగులైన యువతి,యువకులు హాజరై సద్వినియోగం చేసుకోవాలని వెలుగు ఏపిఎం వరదయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....యువతి,యువకులు 18నుండి 35సంవత్సరాల లోపు ఉండాలని,జాబ్‌మేళాకు 80 వివిద కంపెనిలకు చెందిన ప్రతినిధులు వస్తున్న నేపద్యంలో నిరుద్యోగుల్లో ఉన్న నైపుణ్యాల ఆధారంగా కంపెనిలకు ఎంపిక చేసుకోనున్నందున తప్పని సరిగా హాజరై అవకాశంను వినియోగించుకోవాలన్నారు. సిసిలు దద్దు మహేందర్, పుల్లయ్య,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

పెద్దవంగర, సెప్టెంబర్22, ప్రభాతవార్త



ఈ నెల 25న తొర్రూరులో ఎర్రబెల్లి ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని పెద్దవంగర మండల పార్టీ ఇంచార్జ్ బియ్యాల సోమేశ్వర్‌రావు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్యలు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ.. మండలంలోని యువతీయువకులు పదొవ తరగతి నుండి పిజి వరకు చదువుకున్న వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాంచంద్రయ్యశర్మ, పాకనాటి సోమరెడ్డి, ముత్తినేని శ్రీనివాస్, వెంకన్న, సంజయ్, సుదీర్, హరీష్, రామ్మూర్తి, అనిల్,రాకేష్, వెంకటేష్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## సోమయ్య ఆశయ సాధనకు పోరాడుదాం

తొర్రూరు రూరల్, సెప్టెంబర్22, ప్రభాతవార్త
సాయుధ పోరాట వీరుడు, అమరజీవి జనగం సోమయ్య ఆశయ సాధనకై కృషిచేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు తమ్మెర విశ్వేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం జనగాం సోమయ్య వదొవ వర్ధంతి సభకు ఆయన హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జనగాం సోమయ్య ఏ ఆశయ సాధన కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని రజాకారుల కభంద హస్తాల నుండి తెలంగాణను విడిపించడం కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వకుండా కొత్త కొత్త జీవోలు తెచ్చి లక్షలు దండుకుంటున్నారని ఆరోపించాడు. ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను సంపూర్ణంగా అమలు చేయాలని లేనిపక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి సంతోష్, పబ్బోజు ఏకాంతాచారి, ఏకాంతం, పంజాల సోమయ్య, ఐలయ్య, పాపయ్య, నర్సింహా, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## కోమటిపెల్లిలో రైతులకు శిక్షణ

ఇనుగుర్తి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



మండలంలోని కోమటిపెల్లి గ్రామంలో మల్యాల కృషి విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో ఉద్యానవన శాస్త్రవేత్తలు డా.రాంబాబు రైతులకు మిరపపంటలో వస్తున్న చీడపీడ తెగలపై సలహాలు,సూచనలు అందచేశారు.శుక్రవారం గ్రామ సర్పంచ్ నీలం యాకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ....మిరుపలో పైముడుత,కింది ముడుత,జెమిని మోజాయిక్ వైరస్,లద్దె పురుగు ఉదృతంగా ఉన్నందున పై ముడుతకు నివారణ కోసం డైపెన్ తయిరాన్ 50% 1.5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచుకారీ చేయాలని,అలాగే కిందిముడుతకు ప్రొపర్‌గైట్ 57% 2మిల్లీ లీటర్ల నీటికి కలిపి పిచుకారీ చేయాలని,వైరస్ నివారణకు ప్రత్యేకంగా ఏలాంటి మందులు లేవు, సమగ్రసస్య రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త క్రాంతి కుమార్,బిఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షులు చిర్రగోని యాకమూర్తి, గ్రామరైతు కోఆర్డినేటర్ ఎన్ భద్రు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మెపా జిల్లా మీడియా రాజు నియామకం

చెన్నారావుపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త
మెపా వరంగల్ జిల్లా మీడియా విద్యార్థిగా మండలంలోని అక్కలొచెడ గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘ బాధ్యుడు స్థానిక పాత్రికేయుడు ముత్యం రాజు నియమితులయ్యారు.ఈ మేరకు వరంగల్ పట్టణంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్, డాక్టర్ గుండాల మదన్ కుమార్‌లు రాదు రాజును నియమిస్తూ నియామకపు పత్రాలు అందించారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మీడియా ద్వారా ముదిరాజ్ కులస్తులను చైతన్యవంతం చేస్తా అన్నారు.వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## వినాయక విగ్రహాల వద్ద అన్నదానం



నెల్లికుదురు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త
గణపతి నవరాత్రోత్స వాలను పురస్కరించుకుని మండల కేంద్రంలోని కొత్తవారి వాడలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో సుమారు 150మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.స్థానిక ప్రజాప్రతినిధులు,నిర్వాహాకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర : మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో వెంకటేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద మహ అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. తహశీల్దారు మహేందర్, ఆర్.ఐ లష్కర్‌లు హాజరై అన్నదాన



కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం యూత్ సభ్యులు మాట్లాడుతూ.. ప్రతిసారి వెంకటేశ్వరయూత్ ఆధ్వర్యంలో గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అనపురం ప్రవీణ్, వినోద్, కృపాకర్, అనిల్, స్వామి, వెంకటేష్, శ్యామ్, సతీష్, సురేష్, కరుణాకర్‌రెడ్డి, బంగర్‌రెడ్డి, రాజశేఖర్, బాలాజీ, కుమార్, లింగన్న, రాజు, సాయి, వంశీ, వినయ్, అజయ్, దుర్గాప్రసాద్, బీరన్న, ప్రభాకర్‌రెడ్డి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా వైరల్ జ్వరాలు

### కంటికి కన్పించని వైద్య చికిత్స

నర్సింహులపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త
తెలం గాణ రాష్ట్రప్రభుత్వం ప్రజల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామ గ్రామానికి ప్రత్యేక మైన వైద్య వసతితో కూడిన ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేసినప్పటికి కేవలం ఉప కేంద్రాలు నామ మాత్రంగా పనిచేయడంతో ప్రభుత్వ లక్ష్యాన్ని తుంగలో తొక్కుతున్నాయి,దీనితో ప్రజలకు ప్రభుత్వ పనితీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత 10రోజులుగా మండలంలోని వివిద గ్రామాల్లో విషజ్వరాలు విలయతాండవం చేస్తుండటంతో జ్వరాలు బారిన పడిన ప్రజలు తిండికిలేకపోయిన వేలాధి రూపాయలు అప్పొసప్పొ తెచ్చి ప్రేవేట్ ఆసుపత్రి పాలవుతూ ఆర్థికంగా,శారిరకంగా నష్టపోతున్న ప్రభుత్వ ఉపకేంద్రాలేవని ప్రశ్నిస్తున్నారు ? ప్రజల ఆరోగ్యాల కోసం కాకుండా పోటొలకు మాత్రమే పోజులిస్తూ దోమలమందు ఒక్క పంపుతో ఊరంతా కొడుతూ కంపులేపుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తు,వైద్యశాఖ అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతున్నారు. ఇప్పటికైన జిల్లా అధికారులు స్పందించి వైద్య శిభిరాలు ఏర్పాటు చేసి,విష జ్వరాల నుండి కాపాడాలని కోరుతున్నారు.

## మున్నూరుకాపులను ప్రభుత్వం ఆదుకోవాలి

నెల్లికుదురు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మున్నురుకాపులను ఆదుకోవాలని మండలంలోని నైనాల గ్రామ మున్నురుకాపు సంఘం నాయకులు యాసం పెద్ద రమేష్,యాసం వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం నైనాల గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... మున్నురుకాపులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని,మున్నూరు కాపులు వృత్తి రీత్యా వ్యవసాయ ఆధారిత కుటుంబాలు ఐనందున ఇతరులకు కులవృత్తులకు ప్రభుత్వం చేయూత అందించినట్లుగానే మున్నురుకాపులకు వ్యవసాయ నిమిత్తం ట్రాక్టర్లు పంపిణీ చేయాలన్నారు.అదే విదంగా మున్నురుకాపు బందును ప్రవేశపెట్టి రూ.15లక్షలు అందించాలన్నారు.మున్నురుకాపుల సంక్షేమానికి ప్రభుత్వం కృషిచేయడాని మున్నురుకాపు బిడ్డలైన మంత్రులు గంగుల కమలాకర్,రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర చొరవతీసుకుని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు పొన్నం యాకయ్య, యాసం చిన్న ఉప్పలయ్య,పెద్ద వెంకన్న, కరుణాకర్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య మేళాను ప్రారంభించిన డిఎంహెచ్ఓ

**గూడూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

గూడూరులోని సిహెచ్‌సిలో ఆయుష్మాన్‌భవ ఆరోగ్యమేళా కార్యక్రమాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ అంబరీష శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ప్రతి వారం ఈ ఆరోగ్యమేళా ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఆరోగ్యమేళా ప్రత్యేక వైద్య శిబిరంలో వైద్య సేవలు, స్త్రీ గర్భ సంబంధిత వైద్య సేవలు, పిల్లల వైద్యం, ఇఎన్‌టి సేవలు అందించడం జరుగుతుందన్నారు. సిహెచ్‌సి పరిధిలోని మండలాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలన్నారు. తొలిరోజు శిబిరంలో వివిధ వ్యాధులతో వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ వీరన్న, మెడికల్ కాలేజి వైద్యుడు సిహెచ్ శ్రీరాం, కె.స్వప్న, ప్రణిత, రాధిక, ప్రదీప్,



ప్లొరెన్స్, శ్రావణి, సిహెచ్‌సి వైద్యులు లక్ష్మణ్‌నాయక్, శ్రీనివాస్, రమేష్, భరత్‌రెడ్డి, స్రవంతి పాల్గొన్నారు.




# కేసిఆర్ పాలనలో అదోగతే ..

-తెలంగాణలో ఆదివాసీ ఉద్యోగుల నిరుద్యోగుల హక్కులు ఉల్లంఘన

-ప్రభుత్వంపై ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ పోరాటానికి సిద్ధం

-ములుగు జిల్లా కమిటీ సమావేశం నిర్వహణ

-జిల్లా అధ్యక్షుడు మైపా సంతోష్



**మేడారం, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వం అదోగతి పాలు చేస్తుందని ఏటీఎఫ్ జిల్లా కమిటీ మండిపడింది. శుక్రవారం మండల కేంద్రంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మైపా సంతోష్ మాట్లాడుతూ .. రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వ పాలనలో ఆదివాసీ ఉద్యోగుల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. 5వ షెడ్యూల్డ్ భూ భాగంలో ఆదివాసీ హక్కులు, చట్టాలు, కల్పించిందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని 23 శాఖలలో 100 శాతం రిజర్వేషన్‌లో స్థానిక ఆది వాసీలతో ఉద్యోగ నియామకం చేయాలన్నారు. జీవో నెంబర్ 57 రాజ్యాంగం ప్రకారం షెడ్యూల్డ్ 5 ప్రకారం నియామకాలు చేపట్టారు. జీవో నెంబర్ 3 లాంటి చట్టాలు 29 శాఖలలో డ్రైవర్ అడ్వైజరీ కమిటీని నియ మించాలన్నారు. అంతేకాకుండా ఏజెన్సీ డీఎస్సీ తీసుకొచ్చి ఆదివాసీ ప్రాంతంలో ప్రజలకు న్యాయం చేయాలని, నేటి వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశ పాలన అవలంభిస్తుందనాన్నరు. ఉపాధ్యాయ బదిలీలు ప్రమోషన్‌లలో జనరల్ జీవోలు చట్టాలను ఉల్లంఘించి ందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేసిన విధంగా ఇప్పటి ప్రభుత్వం అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఆదివాసీల హక్కులు చట్టాలను తృంగలో తొక్కారని తెలిపారు. ఇప్పటికైనా ఐటిడిఏ ద్వారా అడ్వైజర్ కమిటీలు వేసి ఏజెన్సీ డీఎస్సీని బదిలీలను చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఏటీఎఫ్ జిల్లా నాయకులు వివిధ కేటగిరిల టీచర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

మండలంలోనిరూరల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో, పలు గ్రామాలలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. మొద్దుల గూడెం, కర్లపల్లి, పసర గ్రమాలలో రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో డాక్టర్ రమేష్ వైద్య పరీక్షలు చేసి, 150 మందిరోగులకు, బిపి, షుగర్, రక్తహీనత, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ పరీక్షలు చేసి, మందుల పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్, మాట్లాడుతూ, సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, వర్షాలు కురుస్తున్నందున, వాతావరణంలో చోటుచేసుకునే మార్పులు ఫలితంగా సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, ప్రబలే అవకాషం అధికంగా ఉటుందని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, కాచి వడకాల్సి న నీటిని తీసుకోవడం మంచిదని సూచించారు. దోమల కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సురక్షింతమైన నీటని తాగాలని అన్నారు. వ్యాధుల ప్రజలకు అవగాహన కల్పించామని, వ్యక్తిగత పరిసరాలు పరిశుభ్రత పాటించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటిఎల్ అక్కయ్య, హెచ్ ఓ దుర్గమ్మ, మరియు సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రమణక్కపేటలో నిర్వహించబోయే గిరిజన సొసైటీ ఇసుక రీచ్ వెంటనే రద్దు చేయాలి

**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**



ములుగుజిల్లా మంగపేట మండలం రమణక్కపేట గ్రామంలో గిరిజన సొసైటీ ఇసుక రీచ్‌ను రద్దు చేయగలరని గ్రామ ప్రజలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి అలేటి సుదర్శన్‌కి వినతి పత్రం ఇచ్చారు. ఈ రెవెన్యూ గ్రామంలో ఎస్టి పట్టాదారులు ఎవరు కూడా లేరు. కాబట్టి రమణక్కపేట గ్రామంలో నిర్వహించబోయే గిరిజన సొసైటీ ఇసుక రీచ్‌ను రద్దు చేయవలసిందిగా రమణక్కపేట గ్రామంలోని 95శాతం ప్రజలు ఓసి, బీసి, ఎస్సీ, మైనార్టీ కులాలకు చెందిన మెజారిటీ ప్రజలు గ్రామంలో నిర్వహించబోయే గిరిజన సొసైటీ ఇసుక రీచ్‌ను రద్దు చెయ్యాలని వ్యతిరేకిస్తున్నామన్నారు. మెజార్టీ ప్రజల నిర్ణయమై గ్రామంలో గిరిజన సొసైటీ ఇసుక రీచ్‌ని రద్దు చేయాలని జిల్లా ఉన్నత అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల మురళి, బట్ట చంద్రరావు, చిరంజీవి, సూర్యం, రాము, ప్రశాంత్, సమ్మయ్య, మంచాల నరేందర్, దారాజు కన్నయ్య తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు ఏటూరునాగారం మండలంలోని, లంబాడితండాకు చెందిన కర్ల సమ్మక్క భర్త సత్యంకి రూ.18వేలు, ఇర్స వడ్ల శ్రావంతి భర్త శ్రీనివాస్‌కి రూ.12 వేలు గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును మండల కాంగ్రెస్ నాయకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్‌ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, బ్లాక్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న, పిఏసిఎస్ వైస్ చైర్మన్ మరియు మండల ఉపాధ్యక్షులు చెన్నూరు బాలరాజు, మండల ఉపాధ్యక్షుడు ఎండీ రియాజ్, టౌన్ అధ్యక్షులు ఎండీ సులేమాన్, వర్కింగ్ టౌన్ అధ్యక్షులు సరికొప్పుల శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# కాకుల మర్రి లక్ష్మణ్‌బాబు ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

**ఏటూరునాగారం ప్రభాతవార్త:**

శుక్రవారం ములుగుజిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో భారీగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గ్రామ పెద్దలు పోగుల లక్ష్మీనారాయణ, వేణుగోపాల్ లాహోటి మరియు చల్పాక, రొయ్యూర్ గ్రామాల నుండి భారీ సంఖ్యలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చేపల చెరువుల ద్వారా ఆదాయం పొందాలి



**గూడూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న చేపపిల్లల ద్వారా మత్స్యకారులు ఆర్థికాభివృద్ధిని పొందాలని జెడ్పీకోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం కోరారు. మండలంలోని మట్టెవాడ, కొంగరిగిద్ద, నేలవంచ, తిమ్మాపురం, ఊట్ల, శ్రీహనుమాన్‌తండా, మచ్చర్ల తదితర గ్రామాల్లోని 21 చెరువులు, కుంటల్లో శుక్రవారం ప్రభుత్వం అందజేసిన చేపపిల్లలను ఆయన వదిలిన సందర్భంగా మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మత్స్య పరిశ్రమ మీద ఆధారపడి బ్రతుకుతున్న కుటుంబాల ఆర్థిక పరిపుష్టి కొరకు సిఎం కెసిఆర్ ఉచితంగా చేపపిల్లలను అందజేస్తున్నారన్నారు. మత్స్యకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, చెరువులను కాపాడుకుంటూ చేపపిల్లలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. మత్స్యశాఖ ద్వారా సొసైటీలకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రేగ వెంకటేశ్వర్లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఈసం సంధ్య, సపావట్ రాజు, జ్యోతి, మండల కోప్షన్ సభ్యుడు రహీం, ఫిషరీస్ ఎఫ్ఓ వేణు, నర్సయ్య, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# కుల వివక్ష దాడులకు వ్యతిరేకంగా పోరాడుదాం..



**గూడూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

సమాజంలో కొనసాగుతున్న కుల వివక్ష దాడులకు వ్యతిరేకంగా పోరాడాలాని సిపిఐఎంఎల్ ఎన్డీ సబ్‌డివిజన్ కమిటి సభ్యుడు గజ్జి లింగన్న అన్నారు. జ్యోతిబా పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 150వ ఆవిర్భావ దినం సందర్భంగా శుక్రవారం గూడూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కుల వివక్షకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 24 నుండి 30 వరకు గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల్లోని గ్రామగ్రామాన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవగాహన సదస్సులను విజయవంతం చేయాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుల వివక్షతను ప్రోత్సహిస్తున్నదని ఆరోపించారు. బిజెపి పాలనలో దేశ వ్యాప్తంగా దళితులు, మైనారిటీలపై దాడులు జరుగుతున్నాయన్నారు. అణగారిన కులాలు, ప్రజాస్వామిక, విప్లవ శక్తులు కలిసి కుల వివక్షతను ప్రతిఘటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీ నాయకులు కొటెం అచ్చన్న, జోగ రణధీర్, ఇ.శ్రీశైలం, జీవన్, భద్రయ్య పాల్గొన్నారు.

# మహిళల స్వయం సమృద్ధి నా ధ్యేయం

## మహిళలు బాగుపడితేనే దేశం బాగుపడుతుంది

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**పాలకుర్తి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :** మహిళలు తమ కాళ్లపై తాము నిలబడి స్వయం సమృద్ధిగా ఎదగాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో నియోజకవర్గంలోని ఆరు మండలాలకు కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు కుట్టుమిషన్లను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని అవసరమైతే పారిశ్రామికులుగా మారాలని అప్పుడు దేశం బాగుపడుతుందని మహిళలు ఎదిగిన దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని, అందుకే సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గంలో ప్రత్యేకంగా కుట్టుశిక్షణ కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఉచితంగా అందించే విధంగా ప్రారంభించి అమలు చేస్తున్నానని తెలిపారు. ఇప్పటికే మూడు విడతలుగా శిక్షణ పంపిణీ కార్యక్రమాలు ముగిసాయని, వారందరికి కుట్టుమిషన్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నానని, మిగతా వాళ్లందరికి త్వరలోనే శిక్షణ ఇప్పించి కుట్టు మిషన్లు పంపిణీ చేస్తాననని, శిక్షణ పూర్తి చేసుకున్న వారందరికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని తెలిపారు. మహిళలు బీఆర్ఎస్ పార్టీకి కేసీఆర్‌కు అండగా నిలవాలని, సైనికుల్లా తయారు కావాలని పిలుపునిచ్చారు. నా కుటుంబ సభ్యులు ఎర్రబెల్లి ట్రస్టు, మరికొందరి స్నేహితుల సహకారంతో మిగతా వారందరికి శిక్షణ ఇప్పిస్తున్నానని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడి బాగుపడితేనే కుటుంబం, గ్రామం, రాష్ట్రం దేశం బాగుపడుతుందని, మహిళల సామాజిక, ఆర్థిక పరిస్థితులు బాగా తెలుసు అనాదిగా మహిళలుపడుతున్న ఇబ్బందులు నా కళ్లారా చూశానని, అందుకే కుట్టు శిక్షణ, కుట్టుమిషన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. రూ.5.10కోట్లతో ఈ కార్యక్రమాన్ని పాలకుర్తిలో ప్రయోగాత్మకంగా చేపట్టి మొత్తం 10వేల మందికి శిక్షణ ఇవ్వడం నా లక్ష్యం అన్నారు. మొదటి విడత 3861మందికి శిక్షణ ఇస్తున్నామని, శిక్షణ పూర్తి చేసుకున్న వారికి కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన మాట మీద నిలబడే మంచి మనుషులు మహిళలు అని, నాకోసం సీఎం కేసీఆర్ కోసం అండగా నిలవాలని, ప్రభుత్వాన్ని విమర్శించే వారికి మహిళలే ముందుండి బుద్ధిచెప్పాలని, పిచ్చిగా మాట్లాడే వారిని ఎదురించాలని మంత్రి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. ఉపాధిహామీ కూలీలకు వాటర్ బాటిళ్ల, టిఫిన్ బాక్స్ బ్యాగ్‌తో సహా కిట్లను అందచేస్తున్నట్లు , తోచిన విధంగా అన్ని చేస్తున్నానని, తనను గెలిపించినా రుణం తీర్చుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, మహిళలు పాల్గొన్నారు.





# జలదిగ్బంధంలో కాట్రపల్లి

## ఎటూ చూసినా సముద్రాన్ని తలపిస్తున్న గ్రామం

## ఇదేనా బంగారు తెలంగాణ అంటున్న గ్రామస్థులు

## పత్తాలేని సంబందిత అధికారులు

**కేసముద్రం రూరల్, సెప్టెంబర్22, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో కాట్రపల్లి గ్రామం గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జలదిగ్భందంలో కొట్టుమిట్టాడుతుంది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని కాట్రపల్లి గ్రామ శివారున ఎత్తైన గుట్ట ఉండడంతో వర్షాపు నీరు మొత్తం గ్రామ శివారు కాలనీలను ముంచెత్తింది. శుక్రవారం తెల్లవారి లెచి చూసేసరికి కాలనీ మొత్తం సముద్రాన్ని తలపించిందని స్థానికులు చెబుతున్నారు. వర్షపు నీరు వెళ్లడానికి సరైన కాలువలు లేకపోవడంతో నీరు మొత్తం గ్రామాన్ని చుట్టూముట్టింది. ఇదేనా బంగారు తెలంగాణ అంటూ గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరదనీటికి అర్పణపల్లి బ్రిడ్జి పూర్తిగా మునిగిపోవడంతో ఈ గ్రామానికి రాకపోకలు పూర్తిగా బంద్ అయ్యాయి. ఎక్కడో నాలుగు రోడ్లు వేసి అంతా అభివృద్ధి చెందిందని గొప్పలు చెప్పుకోవడం తప్ప చేసిందేమి లేదని వారు ఆరోపిస్తున్నారు. నీరు వెళ్లడానికి గత కాలంలో ఎప్పుడో వేసిన చిన్నచిన్న మోరీలలో వరద పోలేక రోడ్డుమొత్తం కొట్టుకపోయింది. రాత్రి నుండి మధ్యాహ్నం వరకు ఆ గ్రామానికి రాకపోకలు లేకపోవడంతో గ్రామస్థులంతా దిక్కుతోచని స్థితి ఉండిపోయామని వారు వాపోతున్నారు. దీనంతటికి కారణం సరైన మరామత్తుల్లేకపోవడమే అని అంటున్నారు. చేసేదేమి లేక స్థానికులే వరదనీరు వెళ్లే విధంగా కాలువలు త్రవ్వుకున్నారు. ఏ అధికారులు గ్రామానికి రాలేదని ఇప్పటికైనా సంబందిత ఉన్నతాధికారులు స్పందించి పెద్దపెద్ద మోరీలను ఏర్పాటు చేసి గ్రామాన్ని నీటి వరద నుండి విముక్తి చేయాలని కోరుతున్నాట్లు వారు తెలిపారు.



# ఆయిల్ ఫామ్ పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి

## రుణమాఫీ పొందిన రైతుల సమాచారం సక్కాగా సేకరించాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి**

ఆయిల్ ఫామ్ పంట సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తూ నిర్దేశిత లక్ష్మాన్ని పూర్తి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శుక్రవారం భూపాలపల్లిలో గల ప్రగతి భవన్‌లో అన్ని మండలాల వ్యవసాయాధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. రుణమాఫీ పొందిన రైతుల సంక్షిప్త సమాచారాన్ని వ్యవసాయ అధికారులు పక్కాగా సేకరించి రుణమాఫీ పొందిన రైతులు తిరిగి పంట రుణం తీసుకునేందుకు అవగాహన కల్పించాలని గ్రామాల వారీగా రుణమాఫీ పొందిన రైతుల పూర్తి వివరాలను సేకరించి ఆయిల్ ఫామ్ పంట సాగుపై అవగాహన కల్పించి ప్రతి రైతు తనకున్న సాగుభూమిలో కొంత విస్తీర్ణంలో అయిల్ ఫామ్ సాగు చేసుకునేలా వ్యవసాయ అధికారులు కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. రుణమాఫీ పొందిన రైతుకు పంటరుణాలు తీసుకొని తిరిగి చెల్లిస్తే వారికి సివిల్ స్కోర్ గురించి అవగాహన కల్పించాలని రైతులకు తమ బ్యాంకులలో సివిల్ స్కోర్ అనేది తక్కువుంటే ప్రభుత్వం నుండి కానీ ఏఇతరత్రా బ్యాంకుల నుండి రుణాలు, పథకాలు కోల్పోయే ప్రమాదం ఉందని రైతులకు క్షుణ్ణంగా తెలియజేశారు. ముఖ్యంగా ఆయిల్ ఫామ్ పంట సాగుపై ఇచ్చిన టార్గెట్‌లను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయని వారిపై తగు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, హార్టికల్చర్ జిల్లా అధికారి సంజీవరావు, జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

## డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అల్లెం అప్పయ్య



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

గోవిందరావుపేట మండలంలో పలు గ్రామాలలో వైద్య ఆరోగ్యశాఖ నిబంధనలకు విరుద్దంగా నిర్వహిస్తున్న పటు క్లినిక్‌లు మరియు ల్యాబ్‌లను సీజ్ చేసినట్లు డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అలెం అప్పయ్య తెలిపారు. శక్రవారం పసర, నాగారం గ్రామంలో ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పలు క్లినిక్‌లు ల్యాబ్‌లను నమ్మదగిన సమాచారం మేరకు డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య దాడులు నిర్వహించి సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ పసర, నాగారం గ్రమానికి చెందిన ఆర్ఎంపీలు నాగరాజు, కాంతారావు, వెంకటేశ్వర్లు, అను ముగ్గురు నిబంధనలకు విరుద్దంగా క్లినిక్‌లు నిర్వహిస్తుండడంతో, సీజ్ చేసినట్లు తెలపారు. వాస్తవానికి వీరు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని అన్నారు. అందుకు విరుద్ధంగా వేద్యం అందిస్తునట్లు తేలడం జరిగిందన్నారు. ఎంబిబిఎస్ డాక్టర్ ద్వారా రిజిస్టర్ అయి లైసెన్స్ కలిగి ఉండి మాత్రమే క్లినిక్ నిర్వహించాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉండడం వల్ల సీజ్ చేసి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామంలోని సుజాత ల్యాబ్ యాజమాన్యం ప్రభుత్వ నిర్ణీత ధరల కంటే అధిక ధరలకు టెస్టులు నిర్వహిస్తున్నందున చర్యలు చేపట్టడం అయినదని అన్నారు. అదే విధంగా లక్ష్మి ల్యాబ్ అనుమతి కోసం దరఖాస్తు చేసినందున అనుమతి వచ్చేవరకు వేచి ఉండకుండా తెరిచి ఉంచినందున యాక్షన్ తీసుకోవడం జరిగిందన్నారు. సూర్య క్లినిక్ ఎంబిబిఎస్ డాక్టర్‌తో వైద్యం నిర్వవహిస్తున్నప్పటికీ లైసెన్స్ లేనందున చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పలువురిపై ముందు ముందు కూడా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. త్వరలోనే ఆర్.ఎం.పి వైద్యులకు వారి వారి హక్కులను నిబంధనలను పరిమితులను తెలియజేస్తూ కౌన్సిలింగ్ నిర్వహించే చర్య చేపట్టునున్నట్లు తెలిపారు. అయినను మార్పు రాకపోతే చట్టరీత్యా చర్యలు తప్పవనీ హెచ్చరించారు. ప్రజలు కూడా ఎవరిని పడితే వారిని గుడ్డిగా నమ్మి వైద్యం కోసం వళ్ళవద్దని, వాస్తవాలు తెలుసుకోవాలని అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్యశాలను నిష్ణాతులైన వైద్యులను వారి సేవలను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రజా ఆరోగ్యం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చించి ఖర్చు చేస్తుందని అనవసరంగా అనుభవంలేని ఆర్ఎంపీలను నమ్మి ఆరోగ్యాన్ని పోగొట్టుకోవద్దని డబ్బును వృధా చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అల్లం అప్పయ్యతో పాటు డివిఎస్ఎమ్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణాల్లో నిబంధనలు పాటించండి

## బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా

## పలు ప్రాంతాల్లో భవన నిర్మాణ అనుమతులు పరిశీలన

**పోచమ్మ మైదాన్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మహానగరంలోని టిఎస్బీ పాస్ ద్వారా భవన నిర్మాణ అనుమతులు పొందాలని, టిఎస్బీపాస్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా సూచించారు. నగరంలోని టిఎస్బి.పాస్ ద్వారా భవన నిర్మాణాల కోసం దరఖాస్తు చేసిన నిర్మాణ స్థలాలను, ఆక్యుపెన్సీ ధ్రువ పత్రాల జారీ కోసం నగర పరిధిలోని బాల సముద్రం, వికాస్ నగర్, ప్రకాశ్‌రెడ్డిపేట, ఐడియా స్కూల్ ప్రాంతం, న్యూశాయంపేట, జాగీర్, రంగంపేట, తదితర ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించారు. టిఎస్బి పాస్‌లో అనుమతి పొంది నిబంధనలు తూ.చ తప్పకుండా పాటిస్తూ నిర్మాణాలు చేసుకోవాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో సిటి ప్లానర్ వెంకన్న, టిపిఓ బషీర్ పాల్గొన్నారు.

